తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

శుక్రవారం

10, జూలై, 2026

## రెచ్చిపోతున్న కల్తీ కల్లు మాఫియా..

- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ
- గ్రామాల్లో కృత్రిమ కల్లు విక్రయాల జోరు
- రోజురోజుకు కల్తీ కల్లుకు బానిసలవుతున్న ప్రజలు
- కల్లు మానేస్తే మానసిక సమస్యలకు గురవుతున్న వైనం
- ప్రాణాల మీదకు తెచుకుంటున్న సామాన్యులు
- అధికారులు స్పందించి కల్తీ కల్లును
- అరికట్టాలంటున్న ప్రజలు

**కోహీర్, జులై 9 (జనంసాక్షి):** రాజ్యమేలుతున్న కల్తీ మాఫియా.. జోరుగా సాగుతున్న కల్తీ కల్లు విక్రయాలు స్వచ్ఛమైన కల్లుకు బదులు వివిధ రకాల ప్రాణాంతక మత్తు పదార్థాలను కలుపుతూ కల్లు వ్యాపారులు కృత్రిమ కల్లును తయారు చేస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా కల్తీ కల్లును కొందరు వ్యాపారులు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సామాన్య ప్రజలు రోజంతా కష్టపడి కాసింత శారీరక ఉపశమనం కోసం కల్లు సేవిస్తుంటారు. కానీ కల్లు వ్యాపారస్తులు మాత్రం చెట్లకు గీసిన కల్లును విక్రయించకుండా కృత్రిమ కల్లు విక్రయించడంతో ప్రజలకు అది క్రమంగా వ్యసనంగా మారి ఒక్క రోజు కృత్రిమ కల్లు లేకపోయినా వింతగా ప్రవర్తిస్తుంటారు. దీనినే ఆసరాగా చేసుకున్న కల్తీ ఒకటి కల్తీ కల్లు వ్యాపారస్తుల ఆగడాలతో సంగారెడ్డి జిల్లా కోహీర్ నియోజకవర్గంలో కల్తీ కృత్రిమ) కల్లు వ్యాపారానికి అడ్డు అదుపు లేకపోవడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని చెప్పవచ్చు. ఆబ్కారీ శాఖ అధికారులు ఈత చెట్లు, తాటి చెట్ల నుండి గీసిన కల్లును విక్ర యించేందుకు గౌడన్నలకు రెండు రకాల లైసెన్సు(టిఎఫ్టీ, టిసిఎస్)లు గా జారీ చేస్తారు. జానీ కానీ కోహీర్ లో మాత్రం నామమాత్రంగా ఏదో ఒక లైసెన్స్ ఇచ్చి వారు ఇస్తున్న మామూళ్లకు అలవాటు పడి మామూలుగా తీసుకుంటున్న ఎక్సైజ్ శాఖ అధికారులు,

అనుమతులు ఒకరుపై విక్రయించేది మరొకరు

కోహిర్ పరిధిలో టీసీఎస్ సంఘం లైసెన్సులు ఉన్నాయి. కానీ లైసెన్సులు ఉండేది ఒకరిపై కల్లు(కల్తీ) విక్ర విక్ర యాలు కొనసాగించేది మరొకరు, గౌడన్నల లైసెన్సులకు సంబం ధించిన పూర్తి సమాచారాన్ని ఇచ్చేందుకు శాఖ అధికారులు విముఖత చూపుతున్నారు. లైసెన్సులు లేని పల్లెల్లో కూడా వారు,విచ్చల విడిగా కల్తీ కల్లు విక్రయాలు కొనసాగిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో అవేమి పట్టించుకోరు. ఇదే అదునుగా భావించిన గౌడన్నలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఏ ఊరికి లైసెన్సు లేదో ఆ పూరికి నేనంటే నేను అంటూ కల్లు దందా కొనసాగిస్తా. పోటీ పడి మరీ కల్తీ (కృత్రిమ) కల్లు విక్రయాలు కొనసాగిస్తూ సామాన్య ప్రజల ఆరో గ్యాలతో చెలగాటం ఆడుతున్నా.. సంబంధిత అధికారులు మాతంవారు ఇచ్చే మామూలు తీసుకుంటూ అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవనే విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.

ప్రాణానికి హాని కలిగించే మత్తు పదార్థాలతో కల్లు తయారీ.. అనుమతుల పేరుతో గౌడన్నలు ఈత, తాటి చెట్లకు కల్ల గీయకుండానే కృత్రిమ కల్లు తయారు చేసి చెట్టు కల్లు అంటూ విక్రయాలు కొనసాగిస్తున్నారు. గౌడన్నలు కృత్రిమ కల్లు తయారీలో క్లోరల్ హైగ్రేడ్, డైజిపామ్, సల్ఫర్ ఆక్సయిర్, నురుగు, వాసన కోసం మినప పిండిలతో పాటు మత్తు కోసం డీసీని ఉపయోగించి కృత్రిమ కల్లు తయారు చేస్తారు. మత్తు కోసం ఉపయోగించే డీసీని మోతాదుకు మించి వాడినచో సేవించిన వారు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా లేకపోలేదు. మత్తు కోసం వాడే (డీసీ)ని వీరు ఎక్కడి నుండి తెప్పిం చుకుంటారో కూడా ఎవరికి అర్థం కానీ పరిస్థితి నెలకొంది.

ఒక్క లైసెన్స్ తో నాలుగు నుండి ఆరు దుకాణాల ఏర్పాటు కల్లు విక్రయాలు కొనసాగించాలంటే మొదటగా కోహిర్ శాఖ నుండి ప్రభుత్వం జారీ చేసిన లైసెన్సు (టీఎఫ్టి, టీసీఎస్)లు ఉంటేనే ఆ వ్యక్తి కానీ ఆ సంఘం ఎన్నుకున్న



సభ్యుడు ఒక ఊరిలో కానీ,, ఓ కౌంటర్లో ఈత, ఈత, తాటి టీ చెట్లకు చెట్లకు గీసిన కల్లును,ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ విక్రయించాలి. కానీ సంబంధిత అధికారులు మామూళ్లకు అలవాటు పడడంతో నెలకు ఓ దుకాణానికి ఇంత అన్న లెక్కన గౌడన్నలు వారికి ముడుపుల రూపంలో అందించడంతో ఒక ఊరికి ఓ వ్యక్తి తీసుకున్న లైసెన్సుతో నాలుగు ఊర్లలో నలుగురిని పెట్టుకొని నాలుగు దుకాణాలు ప్రారంభించినా.. ఎక్కడైనా కల్తీ కల్లు విక్రయాలు కొనసాగిస్తున్నా... ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవనే విమర్శలు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

మత్తుకు అలవాటు పడి ప్రాణాలు కోల్పోతున్న సామాన్యులు కల్తీ కల్లు సే సేవించడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవ్వడం.. మరి కొందరి మృతితో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కల్తీ కల్లుకు బానిసలైన వారు ఒక్క రోజు కల్లు లేకపోయినా వింత చేష్టలు చేస్తుంటారు. గతంలో కరోన సమ యంలో కల్లు దొరకక కొందరు వింతగా ప్రవర్తించగా.. మరికొందరు మతి స్థిమితం కోల్పోయి తమ గ్రామాలను వదిలి ఎక్కడెక్కడికో వెళ్లిన సందర్భాలు లేకపోలేదు. కృత్రిమ కల్లు విక్రయాలపై సంబంధిత సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు చేపట్టి సామాన్య ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైన ఉందని నియోజకవర్గ గ్రామ ప్రజలు, పలువురు కోరుతున్నారు.

## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచుకోవాలి - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
- గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో మూడేళ్ల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించాలి

**మెదక్ బ్యూరో చీఫ్, జూన్ 9 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గ్రామ పంచాయతీ-సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో మెదక్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

### గ్రామ వనరులను వినియోగించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలి...

ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలో ఉన్న సహజ వనరులు, స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

### పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత...

గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభల్లో ప్రజల



నుంచి వచ్చిన ప్రధాన సమస్యలను ప్రతి గ్రామ పంచాయతీ గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ రాబోయే మూడు సంవత్సరాల కాలానికి గ్రామ పంచాయతీ-సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించా రు. ప్రణాళిక తయారీలో ప్రధానంగా ఏడు అంశాలపై వివిధ శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించుకోవాలని తెలిపారు.

### ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి...

ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. ఇంటి వద్దనే చెత్తను వేరు చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త సేకరణ సమయంలో తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, తదితరాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో పారవేయాలని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు.

మిగతా 10లో..

## జర్నలిస్ట్ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- ఎంపీ రఘునందన్ రావు
- జర్నలిస్టులకు హెల్త్ కార్డుల సమస్యను పరిష్కరించాలి
- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మహాసభ



**సంగారెడ్డి, జులై 09 (జనంసాక్షి):** రాష్ట్రంలో వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్న లిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణం లోని టీఎన్జీవో భవన్లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మహాసభలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన., మంత్రి దామోదర మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి జర్నలిజం నాలుగో స్తంభం అని, వార్తల్లో వేగం అవసరమే,కానీ విశ్వసనీయత అంతకంటే ముఖ్యమైనదన్నారు. సత్యం, నైతికత, సామాజిక బాధ్యత లను జర్నలిజం ఎల్లప్పుడూ పరిరక్షించాలనీ సూచిం చారు. ప్రజల గొంతుకగా, సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా మీడియా మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డు మంజూరి విషయంలో త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి అం దుకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం జరుగు తుందని మంత్రి హామీ ఇచ్చారు. వీటితోపాటు జర్నలి స్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసు కెళ్లి వారి ఒకప్పుడు నేను జర్నలిస్టునే... ఆ బాధ ఏంటో నాకు తెలుసు

### రఘునందన్ రావు, మెదక్ ఎంపీ...

ఒకప్పుడు తానూ విలేకరిగా పని చేశానని ఆ ఫీల్డ్ లో ఎలాంటి బాధలు ఉంటాయో తనకు కూడా తెలుసని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఇవాళ రాత్రి అమెరికా పర్యటన ఉన్నా కూడా జర్నలిస్టుల ఆహ్వానాన్ని మన్నించి, ఇది ఎంతో ముఖ్యమని భావించి ఈ మహాసభ కు రావడం జరిగిందని ఎంపీ వివరించారు. జర్నలిస్టులు ఏవైతే సమస్యలు ఎదుర్కొంటున్నారో వాటన్నిటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని ఆయన విలేకరులకు హామీ ఇచ్చారు.ప్రాణాలు పణంగా పెట్టి పని చేసే జర్నలిస్టులకు హెల్త్ కార్డు ఎంతో అవసరం – టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ నిత్యం వార్త సేకరణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి, కుటుంబాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యం లెక్కచేయకుండా పని చేస్తున్న జర్న లిస్టులకు హెల్త్ కార్డు ఎంతో ముఖ్యమని టియుడబ్ల్యుజే సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం హెల్త్ కార్డులు మంజూరు చేసిందని, కానీ అవి కేవలం రెండున్నర సంవత్సరాలు మాత్రమే పనిచేశాయని ఆయన మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. జర్నలిస్టులకు అందించే హెల్త్ కార్డు విష యంలో మామూలు ఉద్యోగుల నుంచి సంవత్సరానికి ఎలా రుసుము చెల్లించి తీసుకుంటున్నారో వాటి దగ్గర కూడా తీసుకుంటే బాగుంటుందని ఆయన మంత్రికి తెలిపారు. గతంలో ఫ్రీగా హెల్త్ కార్డు ఇవ్వడంతో అవి చాలా చోట్ల పనిచేయకుండా అనేకమంది జర్నలిస్టులు అనేక రకాలుగా సమస్యలు ఎదుర్కొని తిరిగి చేయకుండా పోయాయని వాపోయారు.

మిగతా 12లో..

# ఈనెల 13న ఆల్బెండజోల్ మాత్రాల పంపిణీ

**- నులిపురుగులను నిర్మూలిద్దాం**
**- పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం**
**- డిఎంహెచ్ఓ డాక్టర్.సంధ్య కిరణ్మయి**



**గద్వాల నడిగడ్డ, జులై 9(జనంసాక్షి);** ఈనెల 13న ఆల్బెండజోల్ మాత్రాల పంపిణీ, నులి పురుగులను నిర్మూలిద్దాం, పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదామని జోగులాంబ గద్వాల జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్.సంధ్య కిరణ్మయి అన్నారు. జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ అస్గర్ అలీ, ప్రోగ్రాం అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల అర్హులైన 1,71,354 మంది పిల్లలందరికీ ఈనెల 13వ తేదీ సోమవారం రోజున సామూహిక ఉధృత మాత్రల పంపిణీ,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందనీ,జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 13 నుండి పిల్లలకు 20వ వరకు, ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సగం టాబ్లెట్ రెండు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఒక టాబ్లెట్ వేస్తారనీ, ఈ మాత్రల వలన ఎటువంటి హానికరమైన దుష్ప్రభావాలు ఉండవని తల్లిదండ్రులు ఎలాంటి అపోహాలకు గురికాకుండ తమ పిల్లలకు తప్పనిసరిగ మాత్రలు వేయించాలని , విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ పంచాయత్ రాజ్ మున్సిపల్, ఇతర అనుబంధాల శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి మాత్రలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని డాక్టర్ కిరణ్మయి తెలిపారు.

# ఘనంగా ఏబీవీపీ మహా ర్యాలీ




**అయిజ, జులై 9 (జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కొత్త బస్టాండ్ నుండి మహా ర్యాలీ నిర్వహించరు. కార్యక్రమంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఐజ నగర సంయుక్త కార్యదర్శి ఎ.నరేష్ మాట్లాడుతూ 1949న ఏబీవీపీ 5గురు విద్యార్థులతో ఢిల్లీ యూనివర్సిటీలో ప్రారంభించడం జరిగింది, దేశసేవకై జులై9,1949న ప్రారంభమై విద్యార్థుల లో నిరంతరం కర్తవ్య భావాన్ని, జాతీయ సేవను పెంపొందిస్తూ నేటి వరకు కోట్లాదిమంది విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దిన శక్తివంతమైన విద్యార్థి యువశక్తి కేంద్రంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భవించిందని అన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు, నాయకులకు హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. ఏబీవీపీ మొదటి జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ ఓం ప్రకాష్ బెహల్ గారితో ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన మహాసభలో ఏబీవీపీ ప్రారంభించడం జరిగింది. జాతీయ పునర్ నిర్మాణం ద్వారా భారత్ కు పూర్వవైభవం తీసుకురావడం విద్యారంగంలో విదేశీ విష భావజాలాలను ఎండగడుతూ మేకాలే విధానాలను అంతం చేస్తూ భారతీయ విద్యా కోసం నిర్మాణాత్మక ఆందోళనత్మక సహభాగాత్మక కార్యక్రమాలతో ఏబీవీపీ సత్యవాద సిద్ధాంతంతో ముందుకు ప్రయాణం చేస్తుందని అన్నారు. విద్య జీవితం కోసం-జీవితం దేశం కోసం అంటూ విద్యార్థి శక్తిని జాతీయ శక్తిగా మరల్చడమే ఏబీవీపీ విధానం జనంలోని జ్యోతులం జాతి కొరకు వెలుగుదాం అన్నా నినాదమే ఏబీవీపీ ప్రధాన సిద్ధాంతంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. జాతీయత మా ఊపిరి దేశభక్తి నా ప్రాణం అనే జీవించే విద్యార్థులను తయారు చేస్తున్న కర్మగారమే ఏబీవీపీ లక్ష్యం జ్ఞానం, శీలం, ఏకత పరిషత్ ప్రత్యేకత"అనే నినాదంతో సంఘటనాత్మకంగా ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించింది ఎబివిపి. ఈ కార్యక్రమంలో వెంకటేష్ శ్రీధర్ మధు విజయ్ రహీం శ్రీహరి వేణు పరుష జస్వంత్ అఖిల్ నందు సురేందర పాల్గొన్నారు.

# ఘనంగా ఏబీవీపీ 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తెల్కపల్లి, జూలై 9 (జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 78వ ఆవిర్భావ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ, 1949 జూలై 9న ఐదుగురు విద్యార్థులతో ప్రారంభమైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేడు దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులను చైతన్యపరిచే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందన్నారు. దేశ నిర్మాణం, జాతీయ సమైక్యత, విద్యార్థి హక్కుల పరిరక్షణ కోసం ఏబీవీపీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. జాతీయవాద భావజాలాన్ని విద్యార్థుల్లో పెంపొందించడంలో ఏబీవీపీ కీలక పాత్ర పోషించిందని, దేశ సమగ్రతకు సంబంధించిన పలు అంశాలపై ఉద్యమాలు నిర్వహించి తన ప్రత్యేకతను చాటుకుందని తెలిపారు. జాతీయవాదం, దేశభక్తి విలువలను యువతలో విస్తరించేందుకు ప్రతి విద్యార్థి ఏబీవీపీ కార్యక్రమాల్లో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులతో రాణించాలి

**- విద్యార్థికి సూచించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**
**- కులాంతర వివాహం చేసుకున్న జంటకు ప్రోత్సాహకం**



**గద్వాల నడిగడ్డ, జులై 9(జనంసాక్షి);** అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, విద్యార్థులకు సైతం సహకారం అందిస్తున్నందున ఉన్నత చదువులు అభ్యసించి రాణించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఇటిక్యాల మండలం వావిలాల గ్రామానికి చెందిన విద్యార్థి లెవిన్ కుమార్ కు గురువారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్నత చదువులకు సహాయంగా ల్యాప్టాప్ ను అందజేశారు. అలాగే ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామానికి చెందిన రమేష్ సురేఖ దంపతులు కులాంతర వివాహం చేసుకోవడంతో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సాహకంగా రూ.2.50 లక్షల విలువైన ఎఫ్‌డి పత్రాన్ని కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, ఏఎస్సిడబ్ల్యూఓ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రఘునాథ్‌ను సత్కరించిన రజక సంఘం జిల్లా నాయకులు విజయ్



**ఖిల్లా ఘనపురం, 9 జులై (జనంసాక్షి):** మండల కేంద్రంలోనీ స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో గురువారం ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కార్యవర్గం ప్రమాణోత్సవ కార్యక్రమంలో డైరెక్టర్‌గా ప్రమాణం చేసిన పెద్దమందడి నాయకులు టి. రఘునాథ్ ను రజక సంఘం జిల్లా నాయకులు ఘనపురం విజయ్ తన నూతన కార్యాలయంలో కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ పెద్దమందడి గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు టి.రఘునాథ్ ను డైరెక్టర్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి జిల్లా రజక సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు భవిష్యత్తులో నామినేటెడ్ పదవులు మరిన్ని పార్టీలో పనిచేస్తున్న వారికి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా విజయ్ తెలిపారు ఆయన వెంట మొల్గర శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# సొంత ఇంటి కలను నెరవేర్చిన ప్రభుత్వం



**అయిజ, జులై 9 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలను నెరవేర్చుకునే శుభ సమయం ఇదేనని, గ్రామ ప్రజలకు సర్పంచ్ అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రజలందరికి పారదర్శకాకంగా అవకాశం కల్పించించందని ఎంపీడీఓ అన్నారు. అయిజ మండలం ఇడుగోనిపల్లి గ్రామంలో, సర్పంచ్ ఎంపీడీఓ, ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, హౌసింగ్ ఏ ఈ,పంచాయతీ కార్యదర్శి ఉపసర్పంచ్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో వరి సాగు చేయడం ఇబ్బందికరంగా మారనుంది

**కొల్చారం, జూలై 8(జనంసాక్షి):**

సూపర్ ఎల్ నీ నో ను సంక్షోభంగా కాకుండా అవకాశంగా మలుచుకొని పంటల వైవిధ్యీకరణ పై దృష్టి సారించాలని ప్రభుత్వ ఆలోచన ఉన్నట్లుగా తెలుస్తుంది.

సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేయవద్దని, తక్కువ నీటితో సాగయ్యే పంటలు, ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్, పట్టు పరిశ్రమకు అనుకూల పంటలను ఎంచుకోవాలని రైతులకు ప్రభుత్వం సూచించే పరిస్థితులు రాబోవు ఉన్నట్లుగా తెలుస్తుంది. రైతులకు రైతు వేదికలలో వర్షపాతం అంచనాలపై రైతులకు అధికారుల చేత విస్తృత అవగాహన కల్పించే సూచనలు ఏర్పడుచున్నాయి.

ప్రత్యన్మయ పంటలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలనేదే ప్రభుత్వం ఆలోచనగా కనిపించుచున్నది.

# అయ్యవారిపల్లి తాండాలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ మహోత్సవం

**- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొననున్నారు**
**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నె లక్ష్మీనారాయణ**



**ఉప్పునుంతల, జూలై 9 (జనంసాక్షి):** ఉప్పునుంతల మండల పరిధిలోని అయ్యవారి పల్లి తాండాలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఉప్పునుంతల మండల అధ్యక్షుడు కర్నె లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా. వంశీకృష్ణ పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల చేతుల మీదుగా నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 1:30 గంటలకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పత్రికా విలేకరులు, లబ్ధిదారులు, జిల్లా నాయకులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, చైర్మన్లు, డైరెక్టర్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఐఎన్‌టీయూసీ మండల నాయకులు, ఉప్పునుంతల మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని వారు కోరారు.

## పిజెపి మెయిన్ కెనాల్ గండి

## పరిశీలించిన అధికారులు తక్షణమే మరమ్మతులకు హామీ

**- శ్రీరంగాపూర్ మాజీ జెడ్పీటీసీ, వనపర్తి డిసిసిబి మాజీ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ యాదవ్**



**శ్రీరంగాపూర్, జూలై 9 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని పిజెపి మెయిన్ కెనాల్‌కు గండిపడిన నేపథ్యంలో శ్రీరంగాపూర్ మాజీ డిసిసిబి అధ్యక్షులు శ్రీరంగాపూర్ మాజీ జడ్పీటిసి రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో పి జెపి ఉన్నత అధికారులతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గండి కారణంగా నీటి సరఫరాకు అంత రాయం కలిగే అవకాశాలకు అధికారులు స్థానిక రైతులతో కలిసి పరిశీలన పరిస్థితి అంచనా వేశారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యను పిజెపి అధికారులు గండి పూర్తివేత్త పనులను తక్షణమే చేపట్టి కెనాల్ యధావిధిగా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలను వేగంగా చేపడతామని పి జెపి అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి వనపర్తి డిసిసిబి అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ యాదవ్ పిజెపి ఉన్నతాధికారులు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది..

## మిత్రుని కుటుంబానికి రూ.1 లక్ష ఫిక్స్డ్ డిపాజిట్ చేసి అండగా నిలిచిన పదో తరగతి బ్యాచ్ స్నేహితులు



**శ్రీరంగాపూర్, జూలై 9 (జనంసాక్షి):** శ్రీరంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన మిత్రులు తమ సహచరుడు వెంకటేష్ (బుసిరెడ్డిపల్లి గ్రామం)కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటు కున్నారు. బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ గత కొన్ని సంవత్స రాలుగా కోడేర్లో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక సంవత్సరం వయస్సు గల కుమారుడు ఉన్నారు. సుమారు మూడు నెలల క్రితం కోడేర్లో నిర్మాణంలో ఉన్న తన ఇంటి పిల్లర్లకు నీళ్లు పోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మృతి చెందాడు.ఈ విషాద ఘటనతో చలించిన శ్రీరంగాపురం స్కూల్ 1999-2000 పదో తరగతి బ్యాచ్ మిత్రులు కలిసి రూ.1,00,000 సేకరించి, తండ్రిని కోల్పోయిన ఇద్దరు కుమార్తెల పేర్లపై రూ.50,000 చొప్పున మొత్తం రూ.1,00,000 ఫిక్స్ డిపాజిట్ చేసి వారి భవిష్యత్తుకు భరోసా కల్పించారు. అనంతరం కోడేర్కు వెళ్లి వెంకటేష్ కుటుంబ సభ్యులకు ఫిక్స్ డిపాజిట్ పత్రాలను అందజేసి, ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ తమ అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా తమ ప్రియ మిత్రుడు వెంకటేష్ను స్మరించుకుని ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మిత్రులు బాలరాజు, ప్రవీణ్, రామకృష్ణ, కురుమయ్య, అంజి, శ్రవణ్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర

**- ప్రతీ విద్యార్థి జాతీయవాద దృక్పథాన్ని అలవర్చుకోవాలి**

**- జాతీయ పునర్నిర్మాణంలో ఏబీవీపీతో విద్యార్థులంతా భాగస్వామ్యం కావాలి**




**మక్తల్, జూలై 09 (జనంసాక్షి):** దేశ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర అని ఆర్ ఎస్ ఎస్ విభాగ్ ప్రచారక్ దేవేందర్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మక్తల్ శాఖ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం, నో డ్రగ్స్ సొసైటీ క్యాంపెయిన్ కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో నిర్వహించిన నో డ్రగ్ సొసైటీ కార్యక్రమంలో పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని కుటుంబ నిర్మాణం, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో నా రక్తం నా తెలంగాణ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ఎబివిపి నిర్వహించిన సేవా పోరాట కార్యక్రమాల కొనసాగింపుగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మక్తల్ మార్కెట్ యార్డ్ లో రక్త దాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య ఎబివిపి నగర అధ్యక్షులు అంజి రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర, ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్, నగర కార్యదర్శి వంశీ, శరణ్,సందీప్, రమేష్, అభి, తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లాలో ఘనంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

**- రైతు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే మేఘా రెడ్డి**





**ఖిల్లా ఘనపురం 9, జూలై (జనంసాక్షి):** మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో గురువారం ఘనపురం ,పెద్దమందడి లా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, కార్యవర్గం ప్రమాణోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు మేఘా రెడ్డి పాల్గొన్నారు అనంతరం మొదటగా జిల్లా వ్యవసాయ మార్కెట్ అధికారులచే చైర్మన్ క్యామ నవనీత,వైస్ చైర్మన్ వెంకటేష్ రెడ్డి ,డైరెక్టర్స్ లతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లా డుతూ పంటలు పండించి నా రైతులు ఎలాంటి ఇబ్బందులు పడ కుండా ఘనపురం, పెద్దమందడి మండలాలకు కలిపి నూతన వ్యవసాయ మార్కెట్ రాష్ట్ర ప్రభుత్వంచే మంజూరు చేయించడం జరి గింది అని అన్నారు నూతన మార్కెట్ చైర్మన్ క్యామ నవనీత వైస్ చైర్మన్ వెంకటేష్ రెడ్డిలు డైరెక్టర్స్ బాధ్యతగా వ్యవహరించి రైతులకు అండగా ఉండాలని మార్కెట్ యార్డ్ కార్యవర్గానికి సూచించారు, రైతులు పండించిన పంటను నేరుగా ఈ వ్యవసాయ మార్కెట్‌లోకి తరలించవచ్చు అని ప్రస్తుతం రైతులు వారి పంటను పండించటం ఒక ఎత్తు అయితే వాటిని మిల్లులకు తరలించడం మరో ఎత్తుగా మారింది పెద్ద మార్కెట్‌లు అందుబాటులో లేకపోవడంతో రైతులకు ఇబ్బందిగా మారింది ఇక్కడి నుండి వనపర్తి 30 కిలోమీటర్లు, అటు మహబూబ్న గర్ 28 కిలోమీటర్లు జడ్చర్ల 30 కిలోమీటర్లు వెళ్ళే అవసరం లేదని అతి త్వరలోనే ఈ మార్కెట్ నిర్మాణ పనులను చే పడతామని రైతుల సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తాం అని అన్నారు, అలాగే స్థానిక గణప సముద్రం రిజర్వాయర్ లో రోడ్డుకు దగ్గర్లో భూమిని కోల్పోతున్న రైతులతో సమావేశం వరం లోగ జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ ప్రత్యేక అధి కారులతో మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి భూమిని కోల్పోతున్న రైతులకు సరైన న్యాయం చేస్తామని అన్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజ ల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. అనంతరం తాత్కాలిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయాన్ని చైర్మన్ క్యామ నవనీత తో కలిసి ప్రారంభించారు చైర్మన్ ఛాంబర్ లో క్యామ నవనీత కుర్చీలో కూర్చోబెట్టి రికార్డుల్లో మొదటి సంతకం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ జిల్లా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు టి.సాయిచరణ్ రెడ్డి, మండల అధ్యక్షులు కొత్తగొల్ల కృష్ణయ్య, సింగల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సింగల్ విండో ఉపాధ్యక్షులు క్యామ రాజు, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్యా, సోలీపూర్ రవీందర్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, డి.విజయ్‌కుమార్, సర్పంచులు అగారం పద్మమ్మ, టీ.సింధు శేఖర్ రెడ్డి,గంజాయి రమేష్, ఆంజనేయులు, టి రఘునాథ్ పాల్గొన్నారు.

## వెంకటాపూర్ గ్రామపంచాయతీ భవనం.. ఎప్పటికి పూర్తి?

**- ఏళ్లుగా అసంపూర్తిగా నిర్మాణం - ప్రజా ధనం వృథా అవుతోందా?**

**- అధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్థుల డిమాండ్**



**కల్వకుర్తి,జూలై 9,(జనంసాక్షి):** ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన వెంకటాపూర్ గ్రామపంచా యతీ నూతన భవన నిర్మాణం ఏళ్లుగా పూర్తికాకపోవడం గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో ప్రజాధనం వృథా అవు తోందా అనే ప్రశ్నలు గ్రామస్థుల్లో వ్యక్తమవుతున్నాయి. నిర్మాణ పనులు కొంతవరకు పూర్తయినప్పటికీ మిగిలిన పనులు నిలిచిపోయినట్లుగా కనిపిస్తున్నాయి. దీంతో గ్రామపంచాయతీ కార్యాలయం పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. నిర్మాణ జాప్యానికి కారణాలేమిటి? ఇప్పటివరకు ఎంత మేర నిధులు విడుదలయ్యాయి? పనులు ఎప్పుడు పూర్తి అవుతాయి? అనే అంశాలపై సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేసి గ్రామపంచాయతీ భవనాన్ని వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.గ్రామ అభి వృద్ధికి ప్రతీకగా నిలవాల్సిన గ్రామపంచాయతీ భవనం అసంపూర్తిగా ఉండటం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధి కారులు వెంటనే స్పందించి నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నీటి సమస్యకు పరిష్కారం... సర్పంచ్ వైవీ జయశ్రీ

**అయిజ, జూన్ 9 (జనంసాక్షి):** గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని యాపదిన్నె సర్పంచ్ వైవి జయశ్రీ యుగంధర్ రెడ్డి అన్నారు. యాపదిన్నె గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి సమస్య పరిష్కారం కొరకు గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన పైప్ లైన్ నీటి ట్యాంకును గురువారం సర్పంచ్ వైవి జయశ్రీ యుగంధర్ రెడ్డి ఉపసర్పంచ్ హేమలత వార్డు సభ్యులు మాణిక్యమ్మ హరి ఉమేష్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి బోరు మోటార్ ద్వారా నీరు అందించడమే గాక పాత ఓ హెచ్ ఆర్ ట్యాంకు మరమ్మతులు చేయించి అదనంగా 40 వేల లీటర్లు గ్రామ ప్రజలకు అందేలా చర్యలు తీసుకున్నామని సర్పంచ్ పేర్కొన్నారు.

**సీసీ డ్రైనేజీ పనులకు భూమి పూజ నిర్వహించిన సర్పంచ్...**

యాపదిన్నె గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆర్ అండ్ బి రోడ్డు సమీపంలో గుమ్ముల నుండి మినీ ట్యాంకుల,గుడిదొడ్డికి వెళ్లే రోడ్డు వరకు చేపట్టనున్న సిసి డ్రైనేజీ పనులకు సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి గురువారం భూమి పూజ నిర్వహించారు. ఎస్సీ కాలనీలో ప్రధాన డ్రైనేజీ మురుగుపారుతూ ఇబ్బందికరంగా ఉందని



గ్రామసభలో సమస్య విన్నవించడంతో స్పందించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సిసి డ్రైనేజీ నిర్మాణానికి గతంలో ఆమోదం తెలిపారు. దీంతో గ్రామ పంచాయతీకి మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి త్వరలో సీసీ డ్రైనేజీ పనులు మొదలు పెట్టనున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు.

## అనారోగ్యంతో షకీల్ మృతి.. కుటుంబాన్ని పరామర్శించిన 19వ వార్డు కౌన్సిలర్ మురళి సాగర్



**వనపర్తి బ్యూరో, జులై 9 (జనంసాక్షి):** వనపర్తి పట్టణంలోని 19వ వార్డుకు చెందిన షకీల్ అనారోగ్యంతో మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న షకీల్ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే 19వ వార్డు కౌన్సిలర్ మురళి సాగర్ మృతుని నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా షకీల్ మృతితో తీవ్ర మనోవేదనకు గురైన కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ధైర్యం చెప్పారు. కుటుంబ పెద్దను కోల్పోవడం ఎంతో బాధాకరమైన విషయమని, ఈ క్లిష్ట సమయంలో తాము కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుని భార్య సల్మా తో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుని కుటుంబానికి తన వంతు బాధ్యతగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ చిన్న సహాయం వారి అవసరాలకు కొంతైనా ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో అందిస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మురళి సాగర్ మాట్లాడుతూ, “షకీల్ మృతి ఎంతో బాధాకరం. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి. ప్రజాప్రతినిధిగా నాకు సాధ్యమైనంత వరకు వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తాను. అవసరమైన ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా కూడా వారికి ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తాను” అని అన్నారు.

స్థానిక ప్రజలు కూడా షకీల్ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృదుస్వభావిగా, అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందని, ఆయన అకాల మరణం వార్డుకు తీరని లోటని పలువురు పేర్కొన్నారు. అంత్యక్రియల్లో స్థానికులు, స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు తుది వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా పలువురు సామాజిక సేవకులు మాట్లాడుతూ, ఇలాంటి విషాద సమయంలో ప్రజాప్రతినిధులు కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పడం అభినందనీయమని అన్నారు. మృతుని కుటుంబం ఒంటరిగా భావించకుండా సమాజం మొత్తం వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్ మురళి సాగర్ అందించిన ఆర్థిక సహాయానికి మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తమ బాధను పంచుకుంటూ పరామర్శించినందుకు, అవసర సమయంలో సహాయం అందించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, సామాజిక కార్యకర్తలు మరియు కాలనీవాసులు పాల్గొని షకీల్ చిత్రపటానికి నివాళులర్పించారు. షకీల్ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని వేడుకున్నారు.

## మన్ననూరు గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై స్వేరో నెట్వర్క్ ఆందోళన

**- స్వేరో నెట్వర్క్ జిల్లా కోశాధికారి భారీగారి పరమేష్**



**తెల్కపల్లి, జూలై 09, (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై నాగర్‌కర్నూల్ జిల్లా స్వేరో నెట్వర్క్ కోశాధికారి భారీగారి పరమేశ్వర్ స్వేరో ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉదయం అల్పాహారం తీసుకున్న అనంతరం 26 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం ఆందోళన కలిగించే విషయమన్నారు. బాధిత విద్యార్థులకు తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించి, ఘటనకు గల కారణాలను పూర్తిస్థాయిలో విచారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సురక్షిత వసతి, అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో గురుకులాల అభివృద్ధికి చేపట్టిన చర్యలను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం గురుకులాల నిర్వహణపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని స్వేరో నెట్వర్క్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డపాకుల మహేష్, దర్శనం సురేష్, మల్లేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తాం

**- విజయదశమిలోపు పీఆర్సీకి అవకాశం..జూలై15,లోపు హెల్త్ కార్డుల ఉత్తర్వులు వచ్చే సూచనలు**

**- సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పీఆర్టీయూ-టీఎస్ నాయకుల పిలుపు**



**మహమ్మదాబాద్, జూలై 09 (జనంసాక్షి):** ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు వారి పెండింగ్ సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ-టీఎస్ సంఘం ప్రధాన లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర,జిల్లా నాయకులు స్పష్టం చేశారు.సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి కొనసాగిస్తామని పేర్కొన్నారు. మహమ్మదాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జి.మదన్ మోహన్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షుడు వి.బుచ్చారెడ్డి పాల్గొని మాట్లాడారు.ఉపాధ్యాయులకు మెరుగైన ఫిట్‌మెంట్‌తో విజయదశమిలోపు పీఆర్సీ ప్రకటించే అవకాశం ఉందని,జూలై15లోపు హెల్త్ కార్డులకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడే అవకాశముందని తెలిపారు. అలాగే ఈ నెలాఖరులోపు ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల టెట్ సమస్య పరిష్కారంలో పీఆర్టీయూ-టీఎస్ కీలకపాత్ర పోషించిందని,సంఘం కృషి ఫలితంగానే ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు టెట్ నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించిన డీఏ అరియర్స్ త్వరలోనే జమ కానున్నాయని, డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.సీపీఎస్ రద్దు,జీపీఎఫ్ పెండింగ్ బిల్లుల చెల్లింపు,కేజీబీవీ సిబ్బందికి మినిమం టైమ్ స్కేల్ అమలు వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి నిరంతరం తీసుకెళ్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమమే సంఘం ధ్యేయమని,ప్రతి ఉపాధ్యాయుడు సభ్యత్వ నమోదు ద్వారా సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు బీజం భీంరెడ్డి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి,జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు గీత,ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు పాండురంగారెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి రాము,జిల్లా కార్యదర్శి హన్మయ్య,మండల ఉపాధ్యక్షుడు రమేష్, మండల కార్యదర్శి అంజిలయ్య,సంఘ నాయకులు రవీందర్ రెడ్డి, బాల్‌రాజు గౌడ్,బసయ్య,పి.శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలలపై లైంగిక వేధింపులను అరికడదాం సురక్షిత బాల్యాన్ని అందిద్దాం

**- జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి.పాటిల్**




**నాగర్ కర్నూల్, జూలై 9 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీస్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో ఉన్న లైన్ డిపార్ట్మెంట్స్ అందర్నీ పిలిపించి జిల్లా ఎస్పీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. బాలలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికడదాం సురక్షిత బాల్యాన్ని అందిద్దాం అనే విషయంపై జిల్లాలో ఉన్న అన్ని డిపార్ట్మెంట్స్ అనగా ఎడ్యుకేషన్, షి టీమ్, భరోసా, చైల్డ్ అండ్ వెల్ఫేర్, లేబర్ అందరినీ పిలిపించి మీటింగ్ నిర్వహించి వారికి తగిన సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం మిషన్ వాత్సల్యా పథకం జిల్లా బాలల పరిరక్షణ విభాగం పేరు మీద కర పత్రాలను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. మీకు ఏమైనా ఇబ్బంది లేదా ఆపదలో ఉన్నప్పుడు ఏం చేయాలి అనేది ఈ పోస్టర్ లో క్లుప్తంగా వివరంగా ఉన్నాయని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్, సిసిఎస్సిఐ శంకర్, డిసిఆర్‌బిఎస్‌ఐ రమేష్, భరోసా ఎస్సై రజితతో పాటు వివిధ విభాగాలకు చెందిన ఆఫీసర్స్ పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు ఆట వస్తువుల బహుకరణ

**- ఉప సర్పంచ్ అనిత పంతు నాయక్**



**వెల్దండ, జూలై 9 (జనంసాక్షి):** వెల్దండ మండల పరిధిలోని పలుగుతండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపసర్పంచ్ రమావత్ అనితా పంతు నాయక్ తమ ఉదారతను చాటుతూ విద్యార్థుల ఆటవిడుపు మరియు శారీరక వికాసం కోసం రూ. 30 వేల రూపాయలు వెచ్చించి జారుడు బండ, రౌండ్ సిక్స్ సీటర్స్ మరియు ఆటవస్తువులను బహుకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ నాయక్, మండల విద్యాధికారి శ్రీ ఎస్. చంద్రుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. పంతు దాతను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రుడు మాట్లాడుతూ.. ఉప సర్పంచ్ పాఠశాలకు అందించిన సహకారాన్ని హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, వారి సేవాభావం మరెందరికో స్ఫూర్తి కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవేందర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అంజయ్య, అంగన్వాడీ టీచర్ కమల,వార్డు సభ్యులు వెంకటయ్య ,శాంతి అంజ్య, శిరోలికస్నా, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు విజయవంతం చేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్...



**వెల్దండ, జులై 09 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన మంగళగిరి బాలమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం కింద 5000 వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుద్దటి కిష్టల్,కాంగ్రెస్సీనియర్ నాయకులు ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య,రేవల్లి బాలరాజు,ఈదులపల్లి ఆనంద్, కనుగుల వెంకటయ్య,గంగపోగు అంజి తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన కోహెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు

**కోహెడ, జూలై 09 (జనంసాక్షి):** జిల్లా స్థాయిలో ఈనెల 7న జరిగిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో కోహెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని లు మోత్కుల అవంతి, అండర్ 12 విభాగంలో లాంగ్ జంప్ లో వెండి పతకము ,జాలిగం వెన్నెల అండర్ 14 విభాగంలో ట్రయాథ్లిన్ అలాగే కిడ్స్ జావెలిన్ త్రోలో వెండి పతకం సాధించి ఈనెల 12 న పటాన్ చెరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జాలిగం వెన్నెల ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ మహమూద్ తెలియజేశారు .వీరి ఎంపిక పట్ల స్థానిక సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ , వార్డు సభ్యులు గుగ్గిళ్ళ శ్రీనివాస్, బండ జగన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయురాలు పుష్పలత, విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు

## నాయకులకు పాలాభిషేకం



ధన్వాడ, జూలై 9 (జనంసాక్షి): గురువారం రోజు ధన్వాడ మండల కేంద్రంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంఎల్‌ఏ చిట్టెం పర్ణికా రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్సీ బాలుర నూతన వసతి గృహం కోసం మూడు కోట్ల ఇరవై ఆరు లక్షల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మరియు కుంభం శివకుమార్ రెడ్డికి, శాసనసభ్యులు చిట్టెం పర్ణికా రెడ్డి కి పాలాభిషేక కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చిట్టెం అభిజయ్ రెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి, మండల అధ్యక్షులు ఒగ్గు రాజు, ధన్వాడ పట్టణ అధ్యక్షులు జట్రం లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెసిబి రాజు, చీరాల సుధాకర్ రెడ్డి, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, కెంచే నరేందర్, కెంచే రఘువీర్, నరేందర్ గౌడ్, జెట్రం రాజేష్ గౌడ్, ఆనంద్ గౌడ్, రెహమాన్ ఖాన్, కురువ మల్లేష్, రాము గౌడ్, మరియు ధన్వాడ మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మానవత్వం చాటిన సర్పంచ్ స్వప్న భాస్కర్..

**- మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం**



గోపాల్పేట జూలై 9 (జనంసాక్షి): గోపాలపేట గ్రామానికి హను మాన్లగడ్డ చెందిన అంగన్‌వాడీ ఆయమ్మ తోట బాలేశ్వరమ్మ (72) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసు కున్న గ్రామ సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ మానవతా దృక్పథంతో స్పందించి, మృతురాలి కుటుంబానికి వార్డు సభ్యుల ద్వారా రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సర్పంచ్, అవసరమైన సమయంలో గ్రామ ప్రజలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మన్యం నాయక్, ఓంకార్, వల్లెపు మూర్తి, వార్డు సభ్యులు బోడోల్ల విష్ణు, నాగరాజు, కొంకలి వెంకటేష్, సత్యనారాయణ, వెంకటస్వామి, గాజుల శ్రీను తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై భార్యపై కొడవలితో భర్త దాడి

**- మహిళకు తీవ్ర గాయాలు**



మల్దకల్, జూలై 9(జనంసాక్షి): మద్యానికి బానిసైన ఓ భర్త క్షణికావేశంలో కట్టుకున్న భార్యపైనే కొడవలితో దాడికి పాల్పడిన ఘటన బుధవారం సాయంత్రం మల్దకల్ మండలం మల్లెందొడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారంమల్లెందొడ్డి గ్రామానికి చెందిన తిమ్మప్ప అనే వ్యక్తి మద్యానికి బానిసై, తరచూ భార్య మహేశ్వరితో గొడవ పడేవాడు. ఈ క్రమం లో బుధవారం సాయంత్రానికి మద్యం తాగడానికి భార్యను డబ్బులు అడగగా ఇవ్వకపోవడంతో భార్యాభర్తల మధ్యలు గొడవపడారు. దీంతో మద్యం మత్తులో ఉన్న తిమ్మప్ప తీవ్ర ఆగ్రహానికి లోనై, ఇంట్లోని కొడవలితో భార్య మహేశ్వరి తలపై బలంగా దాడి చేశాడు. ఈ దాడిలో మహేశ్వరి తలకు తీవ్ర గాయాలై రక్తస్రావమైంది. గమనించిన స్థానికులు ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ ఆమె పరిస్థితి విషమించడంతో, మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచన మేరకు బాధితురాలిని కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సింగంపేట స్కూల్ సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు యస్.అజయ్ డిమాండ్**




అమరచింత, జూలై 9 (జనంసాక్షి): మండలం లోని సింగంపేట ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వ హించి సమస్యలు తెలుసు కోవడం జరిగింది. 44 మంది స్కూల్ విద్యార్థులు 14మంది ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు వున్నారని ప్రీ ప్రైమరీ స్కూల్ కు వెంటనే వాలంటీర్ ఆయాలను ను నియమించాలని కోరారు స్కూల్ ప్రారంభం జూన్ 15 నుండి ప్రారంభించడం జరిగింది. రహదారి పక్కనే స్కూల్ ఉండడం తో ప్రహరీ లేక పోవడం తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒకరూమ్ పెచ్చులు ఊడి ఉండడంతో వర్ష కాలంలో ఎప్పుడు విద్యార్థులపై స్లాబు కులుతుందో అనే ఆందోళన లొ విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చెశారు. రూములు తక్కువగా ఉండడంతో ఒకే రూమ్‌లొ 2 తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు పై సమస్యలు పరిష్కరించా లని డిమాండ్ చెశారు. ఈ సర్వే కార్యక్రమంలొ తిరుమలి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం

**- రూ.50 లక్షలతో శాఖ గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన**

**- మంత్రి దామోదర్ రాజనర్సింహ**





సంగారెడ్డి బ్యూరో, జూలై 9(జనంసాక్షి): ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గురువారం నారాయణఖేడ్ నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి, ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డితో కలిసి రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న శాఖ గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కంగ్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి, ఓపీ, ఐపీ విభాగాలు, ఔషధ నిల్వలు, వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి కంగ్టి పీహెచ్‌సీని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా, నిజాంపేట పీహెచ్‌సీని 24x7 ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య, విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వ ఆసుపత్రులను మరింత బలోపేతం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

# అర్హులైన ఏ ఒక్క ఓటు మిస్ అవ్వకూడదు

**- సర్ పై అవగాహన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు**



చేర్యాల, జూలై 09 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు సర్ కార్యక్రమం కోసం కాంగ్రెస్ పార్టీ నియమించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కోఆర్డినేటర్స్ మెడ శ్రీను, కర్ణాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షులు మంజె మల్లేశం గురువారం రోజు పోతిరెడ్డిపల్లి, నాగపురి,శభాష్ గూడెం గ్రామాలలో పర్యటించి సర్ కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లకు, బిఎల్ ఓ, జిపిఓ లను కలిసి గ్రామాలలోని సర్ కార్యక్రమంలో జరుగుతున్న పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరి ఓటు మిస్ కాకుండా చూడాలని 56, 57,58,59,60 బూత్ లలో పర్యటించామన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో ఉన్న పొరపాట్లను సరిచేసుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరుగా నమోదు కావాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తాటికొండ వేణు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్య బలోపేతానికి ఉపాధ్యాయుల డిమాండ్లు నెరవేర్చాలి

**- ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**- డా.ఎం.శ్రీధర్ శర్మ**



తెల్కపల్లి, జూలై 9 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో రెండో వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నివేదికను వెంటనే బహిర్గతం చేసి, మెరుగైన ఫిట్‌మెంట్‌తో కొత్త పే స్కేలు అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. శ్రీధర్ శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెల్కపల్లి మండలంలో మండల అధ్యక్షుడు కె. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2023 జూలై 1 నుంచి అమలు కావాల్సిన పీఆర్సీ ఇప్పటికీ అమలు కాకపోవడం విచారకరమన్నారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా మెరుగైన ఫిట్‌మెంట్‌తో కొత్త వేతన స్కేలు అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే మంజూరు చేసి బకాయిలను చెల్లించాలని కోరారు. ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించేలా విద్యాహక్కు చట్టంలో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలంటే పాఠశాలల కుదింపు విధానాన్ని విరమించి, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆవాస ప్రాంతాల్లో పాఠశాలలు ప్రారంభించాలని సూచించారు. అలాగే గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను వెంటనే చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా వట్టిపల్లి తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు కె. కళ్యాణ్ ప్రత్యేక చొరవతో విద్యార్థుల సంఖ్యను 11 నుంచి 38కు పెంచినందుకు టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ తరఫున అభినందనలు తెలిపారు. విద్యార్థుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో ఆ పాఠశాలకు అదనపు ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని మండల విద్యాశాఖాధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎం. రమేశ్, మండల కమిటీ సభ్యుడు కె. రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వివాదం.. కేసు నమోదు

పాపన్నపేట, జూలై 9 (జనంసాక్షి) : ప్రేమ వివాహ వివాదంతో యువతి తరపు వారిపై కేసు నమోదైంది. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు .. మెదక్ జిల్లా లోని పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన యువకుడు, కౌడిపల్లి మండలంలోని సలాబత్ పూర్ గ్రామానికి చెందిన యువతి ప్రేమ వివాహం చేసుకొని ఈ నెల 6న ఠాణాకు వచ్చారు. ఇద్దరు మేజర్‌లు కావడంతో పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం యువకుడు యువతిని తీసుకొని ఎల్లాపూర్ లోని ఇంటికి వెళ్లాడు. బుధవారం మధ్యాహ్నం యువతి తరపు వారు కార్లలో ఎల్లాపూర్ లోని యువకుడి ఇంటికి వచ్చి ఇంట్లో ఉన్న యువతిని బయటకు లాక్కొని తీసుకువచ్చారు. అడ్డు వచ్చిన యువకుడి కుటుంబీకులను తప్పించి యువతిని బలవంతంగా కారులో ఎక్కించుకొని తీసుకువెళ్లారు. దీంతో యువకుడు పాపన్నపేట ఠాణాలో ఫిర్యాదు చేయగా యువతి తరపు వారు ఐదుగురిపై ఎస్ఐ కేసు నమోదు చేశారు. కాగా .. గురువారం మధ్యాహ్నం మెదక్ సీఐ కార్యాలయంలో యువతి,యువకుడికి కౌన్సిలింగ్ ఇచ్చారు. యువతి ఇష్టం మేరకు ఆమెను యువకుడికి అప్పగించారు .

# 3వ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో మెదక్ జిల్లా పోలీసుల ప్రతిభకు 8 పతకాల గుర్తింపు

**- విజేతలను అభినందించి సత్కరించిన జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు**





**మెదక్ బ్యూరో చీఫ్, జూలై 9 (జనంసాక్షి):** కరీంనగర్‌లో జూలై 7, 8 తేదీల్లో నిర్వహించిన 3వ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్--2026లో మెదక్ జిల్లా పోలీసులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 8 పతకాలు సాధించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు డ్యూటీ మీట్‌లు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలు, దర్యాప్తు సామర్థ్యం, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఇలాంటి పోటీలు విధి నిర్వహణలో నాణ్యతను పెంచడమే కాకుండా, పోలీసు శాఖలో నూతన విధానాలను అవలంబించేందుకు అవకాశాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మెదక్ జిల్లా పోలీసు శాఖకు మరింత గుర్తింపు తీసుకురావాలని సూచించారు. పోటీల్లో ట్రాకింగ్ విభాగంలో మహేష్, నార్కోటిక్స్ విభాగంలో శ్రావణ్ పతకాలు సాధించగా, యాక్సెస్ కంట్రోల్, కంప్యూటర్ అవేర్‌నెస్, ఆఫీస్ ఆటోమేషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ విభాగాల్లో సతీష్ ప్రతిభ కనబర్చి పతకాలను కైవసం చేసుకున్నారు. అలాగే పోలీస్ వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ విభాగంలో శ్రీధర్ విజేతగా నిలిచారు. వివిధ విభాగాల్లో మెదక్ జిల్లా పోలీసు సిబ్బంది సాధించిన ఈ విజయాలతో జిల్లా ఖాతాలో మొత్తం 8 పతకాలు చేరాయి. విజేతలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ ఇదే స్థాయి ప్రతిభను కనబర్చి జిల్లా పోలీసు శాఖకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జవహర్ నవోదయకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో, జూలై 9 (జనంసాక్షి):** జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ జెన్ వెస్ట్-2027 ద్వారా 2027-28 విద్యా సంవత్సరానికి వట్టెం 6వ తరగతిలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు జూలై 31, 2026 చివరి తేదీ అని పేర్కొన్నారు. అభ్యర్థులు https://navodaya.gov.in లేదా http://cbseitms.rcil.gov.in/nvs/ వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష నవంబర్ 28, 2026న నిర్ణయించిన పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడుతుందని తెలిపారు.

జిల్లాలో అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు. అలాగే విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు ప్రవేశాలపై విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# వెల్దండ లో ఘనంగా 78వ ఆవిర్భావ దినోత్సవం



**వెల్దండ, జూలై 09 (జనంసాక్షి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 78వ ఆవిర్భవ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా వెల్దండ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి జాతీయ విద్యార్థి దినోత్సవం జరుపుకోవడం జరిగింది. వెల్దండ కేంద్రంలోని కోట మైసమ్మ గుడి ఆవరణలో వెల్దండ ఏబీవీపీ మండల కన్వీనర్ రేణుకుంట్ల శ్రీకాంత్ భారతమాత ఫోటోకు పూలమాలలు వేసి అనంతరం ఏబీవీపీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ పూర్వ నాయకుడు నకరకంటి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.... అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జూలై 9న ఆవిర్భవించిన విద్యార్థి పరిషత్ నేటితో 78వ ఆవిర్భవ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేశ నిర్మాణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకుందని 5 మంది విద్యార్థులతో ప్రారంభమై కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అటాక్ నుంచి కటక్ వరకు 78 లక్షల విద్యార్థుల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా నిలిచింది ఏబీవీపీ నినాదాలు నేడు దేశానికి విధానాలుగా మారాయి అని, కాశ్మీర్ ఆర్టికల్ 360 రద్దుకై నినదించి ఉద్యమించి విజయం సాధించిన ఘనత ఏబీవీపీ దాని, అక్రమ వలసదారుల వల్ల ఏర్పాడే జాతీయ భద్రత విషయంలో ఏబీవీపీ చేసిన ఉద్యమాలు నేడు ఈశాన రాష్ట్రంలో భారత్తో బలంగా నిలుచుటకు ఆధారం అయ్యిందని, తెలంగాణ బెంగాల్ , కేరళ మరియు దేశవ్యాప్త వివిధ రాష్ట్రాల వామపక్ష విదేశీ కుట్రలను అర్బతక నక్సలైట్ల తూటాలకు ఎదిరించి జాతీయవాదాన్ని పెంపొందించి, వ్యక్తి నిర్మాణమే జాతీయ నిర్మాణం ,అంటూ ముందుకు సాగింది భారత దేశంలో ప్రపంచంలోనే విశ్వ గురువుగా నిలుపుటకు ఏబీవీపీ 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ ప్రయాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్ కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వెల్దండ మండల కో కన్వీనర్ రేణుకుంట్ల శివచరణ్ , ఏబీవీపీ పూర్వ నాయకులు తంబాలు, దేవేందర్, శోభన్, పాండు, రమేష్, రాజు, శ్రీశైలం, కొండలు, ఉమేష్, అనిల్, ఏబీవీపీ కార్యకర్తలు మణికంఠ, అభిలాష్, సిద్ధార్థ్, చరణ్, మణికంఠ, దినేష్, అవినాష్ పాల్గొనడం జరిగింది.

## బీజేపీ తెలంగాణ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా కొత్తకోట స్వాతి రెడ్డి



**వనపర్తి బ్యూరో, జూలై 9 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా వనపర్తి జిల్లా పెద్దమందడి మండలానికి చెందిన శ్రీమతి కొత్తకోట స్వాతి రెడ్డిని పార్టీ రాష్ట్ర నాయకత్వం నియమించింది. ఈ సందర్భంగా స్వాతి రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, రాష్ట్ర ఎండోమెంట్ సెల్ కన్వీనర్ సూర్య ప్రకాష్, వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణతో పాటు పార్టీ సీనియర్ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి దేవాదాయ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఆలయాల పరిరక్షణ, హిందూ ధార్మిక విలువల పరిరక్షణ, భక్తుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. అలాగే, 2029లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తతో కలిసి అంకితభావంతో పనిచేస్తానని ఆమె వెల్లడించారు. స్వాతి రెడ్డి నియామకంపై వనపర్తి జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె నాయకత్వంలో ఎండోమెంట్ సెల్ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గురుకుల విద్యార్థులను ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీకాంత్ భీమా



**అచ్చంపేట, జూలై 9 (జనంసాక్షి):** మన్ననూర్ గిరిజన గురుకుల బాలుర సంక్షేమ వసతి గృహంలో దాదాపు 26 మంది ఫుడ్ పాయిజన్ ఘటనపై అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీకాంత్ భీమా పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రతి విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి విద్యార్థులకు అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ భీమా మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇలాంటి ఘటనలు అత్యంత బాధాకరమన్నారు. ఫుడ్ పాయిజన్ ఘటనకు గల కారణాలను ప్రభుత్వం వెంటనే సమగ్రంగా విచారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఈ సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని శ్రీకాంత్ భీమా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట బీఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహ గౌడ్, అమీనోద్దీన్, రవీందర్ రెడ్డి, చెన్నకేశవులు, మాజీ కౌన్సిలర్లు ఖుతుబుద్దీన్, రమేష్ రావు, అలాగే ఇతర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుపీఠంలో ప్రత్యేక పూజలు



**శివ్వంపేట, జూలై 9(జనంసాక్షి):** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారు ప్రాంతం శ్రీ గురుపీఠంలో కొలువైన దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం, గురుపరంపర దేవాలయం అలాగే శిరిడి సాయిబాబా దేవాలయంలో అర్చకులు శాస్త్రుల నటరాజు శర్మ, శ్రీ హర్షశర్మ, గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ లు గురువారం శ్రీ దత్తాత్రేయ మహాస్వామి వారికి పంచామృతాభిషేకాలతో అభిషేకం, శతనామా అష్టోత్తరం, అర్చన హారతి సమర్పించారు. అదేవిధంగా శిరిడి సాయిబాబా ఆలయంలో మూలమూర్తికి అభిషేకం శతనామ అష్టోత్తర అర్చన, అనంతరం హారతి సమర్పించారు. ఈ పూజాదులకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, సాయి బాబా దేవత మూర్తులను దర్శించుకొని ఆలయాల్లో పూజలు చేపట్టి వారి మొక్కులు చెల్లించుకున్నారు. షేజ్ హారతి, మధ్యాహ్న హారతి లతో పూజలు ముగిసిన తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత భక్తులందరికీ శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జిన్నారం సూర్య కుమార్ గౌడ్, జిన్నారం శ్రీనివాస్ గౌడ్, రాజం భిక్షపతి యాదవ్, ఆలయ అర్చకులు శాస్త్రుల నటరాజ శర్మ, శాస్త్రుల శ్రీహర్ష శర్మ, కోఆర్డినేటర్ కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్ లతో పాటు శివంపేట, గూడూరు ఇరు గ్రామాల గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్దసంఖ్యలో ఉన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్,ఫార్మాసిస్టులను వెంటనే నియమించాలి

**- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట మావో**



**చేర్యాల, జూలై 09 (జనంసాక్షి) :** ముస్త్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్ ఖాళీలను వెంటనే నియమించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీపీఎం బృందం పరిశీలించిన అనంతరం కొంగరి వెంకట మావో మాట్లాడుతూ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషన్,ఫార్మాసిస్ట్ తో పాటు మరొక డాక్టర్ అవసరమని, ఆసుపత్రి మెంటనెన్స్ చార్జీలు గత రెండు సంవత్సరాలుగా రావడం లేదు. ఒక సంవత్సరానికి రెండు లక్షలు రావలసి ఉండగా ఇప్పటివరకు రాకపోవడంతో వాటర్ మెంట్నెన్స్ నిలిచిపోయింది. ఈ ఆసుపత్రిలో అసౌకర్యాలు ఉన్నందున రోజు వైద్యం కోసం వచ్చే ఇరువై గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు రేపాక కుమార్,పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి గుండ్ర రవీందర్, కొంగరి కృష్ణమూర్తి, క్రర్రీ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో జీవితంలో అన్నీ సాధించవచ్చు

**- అర్జున్ పట్ల సర్పంచ్ చంద్రశేఖర్**

**చేర్యాల, జూలై 09 (జనంసాక్షి):** మనిషికి జీవితంలో క్రమ శిక్షణ ఉంటే జీవితంలో అన్నీ సాధించవచ్చని ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి క్రమశిక్షణ అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారు. క్రమశిక్షణ లేని పెద్దవారైనా విద్యార్థులైనా జీవితంలో ఎదిగినట్టు ఒక్కరూ కూడా లేరు, చదువు తో పాటు ఆటపాటలతో నే సంపూర్ణ విద్యార్థిగా తయారు అవుతారని అని గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు,సరీస్పంద్ర కులకర్ణి, జిపిఓ నాంపల్లి ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ విద్యార్థులకు అందజేశారు.ఈ క్రీడా దుస్తుల పంపిని లో ఎం ఆర్ మూర్తి,సరిత, రజిత, మల్లికార్జున్, పాదుల్ల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తాం మాదిగ యువసేన నాయకులు



**వెల్దండ జూలై 09 (జనంసాక్షి):** వెల్దండ మండల కేంద్రానికి చెందిన మంగళగిరి బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న మాదిగ యువసేన నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాదిగ యువసేన నాయకులు భరోసా కల్పించారు. మాదిగ యువసేన నాయకులు చేయూత చేసిన 11000 వేల రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి జగన్ వార్డు నెంబర్ సభ్యులు గుద్దేటి కిష్టాల్ మాజీ వార్డు నెంబర్ దాసరి రాము మంగళగిరి శ్రీను మాదిగ యువసేన నాయకులు గంగ పోగు నరసింహ మంగళగిరి సత్యం ఎట్టి అంజయ్య గంగ పోగు సాయిబాబు కొయ్యల బస్వలింగం కృష్ణయ్య ఈదులపల్లి జగన్ గంగ పోగు ఆంజనేయులు గంగ పోగు ప్రశాంత్ దాసరి లింగం పాల్గొన్నారు.

## కృష్ణ ఎస్సై నవీద్ న సన్మానించిన అఖిలపక్ష నాయకులు




**కృష్ణ, జూలై 9 (జనంసాక్షి):** కృష్ణ మండల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఎస్ ఎమ్ నవీద్ కు అత్యుత్తమ ప్రతిభ అవార్డు పొందిన సందర్భంగా గురువారం కృష్ణ మండలం అఖిల పక్ష నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు విజయప్ప గౌడ, అఖిలపక్ష నాయకులు సన్మానించి సత్కరించి మాట్లాడుతూ ప్రతిభ పురస్కారం పొందిన ఎస్ఐ రాష్ట్ర స్థాయి, పోలీస్ డ్యూటీ మీట్ లో కూడా ఇదే ఉత్సాహం, నైపుణ్యత, ప్రదర్శించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఎస్సై సాధించిన పురస్కారం మండలానికి గర్వకారమని పోలీస్ శాఖకు ఉన్న వృత్తి నైపుణ్యం నిరంతర శిక్షణ సేవకు నిదర్శనం అని అన్నారు. ముఖ్యంగా కృష్ణ మండలంలో బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వరసగా రెండోసారి అవార్డు తీసుకోవడం వారి విధి నిర్వహణకు ఇది నిదర్శనం అని నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు విజయప్ప గౌడ, కృష్ణ సర్పంచ్ సోల్లపూర్ నాగేంద్ర, సర్పంచ్ మౌనేష్, నాగరాజు గౌడ, నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధారం వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ల ప్రమాణ స్వీకారం

**- 25 ఏళ్ల రైతుల కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- ముఖ్య అతిథిగా హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**రేవల్లి, జూలై 09 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా, ఉమ్మడి గోపాలపేట మండల వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం గురువారం బుద్ధారం ఆంజనేయస్వామి ఆలయం వద్ద అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ యార్డు అధ్యక్షుడిగా వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా సత్యశీలా రెడ్డి, డైరెక్టర్లుగా బోటుక చంద్రయ్య, ఠాకూర్ సంతోష్, సురేందర్, సిరిమల్లేష్, తిరుపతయ్య, శ్రీనివాసులు, బాలపీరు జానమ్మ, వేమారెడ్డి దేవేందర్, తేజశ్రీ, రఘు, బంగారి తదితరులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దాదాపు 25 సంవత్సరాలుగా మార్కెట్ యార్డులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రైతుల అవసరాన్ని గుర్తించి రెండు నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేసి వారి కలను నిజం చేసిందన్నారు.

రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, సాగునీటి ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తి, విద్యార్థులు, యువత, మహిళలు, వృద్ధులు, నిరుపేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని, అభివృద్ధి–సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నూతన మార్కెట్ యార్డుల ద్వారా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సమీపంలోనే విక్రయించుకునే అవకాశం లభిస్తుందని, రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు మెరుగైన ధరలు పొందేందుకు వీలు కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రైతు అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

**రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొస్తాం, వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఎక్కే వెంకటేష్**

నూతన చైర్మన్ ఎక్కే వెంకటేష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, మార్కెట్ యార్డులో రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, రైతులు నూతన కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ కోసం 10 రోజులుగా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

**- ఒకరు ఆన్‌లైన్.. మరొకరు మాన్యువల్ అంటుండటంతో విద్యార్థి అయోమయం**

**- కాలేజీ ప్రవేశం ఆలస్యమవుతోందని ఆవేదన**



**ఉప్పునుంతల, జూలై 9 (జనంసాక్షి):** గ్యాప్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉప్పునుంతల మండల పరిధిలోని కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు దాదాపు పది రోజులుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఇప్పటికీ సర్టిఫికెట్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం వల్ల కాలేజీ ప్రవేశం కూడా ఆలస్యమవుతోందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

బాధితుడి కథనం ప్రకారం, జూన్ 29న మీ సేవ కేంద్రంలో గ్యాప్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించాడు. అవసరమైన ధ్రువీకరణల కోసం రెవెన్యూ అధికారులు సూచించిన మేరకు పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్, అఫిడవిట్ తదితర పత్రాలు సేకరించి సమర్పించాడు. అనంతరం సంబంధిత కార్యాలయానికి వెళ్లగా, కొందరు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని, మరికొందరు మాన్యువల్ విధానంలో సర్టిఫికెట్ జారీ చేస్తామని చెప్పడంతో ఏ విధానాన్ని అనుసరించాలో తెలియక తీవ్ర అయోమయంలో పడ్డానని తెలిపాడు.

ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తి చేసిన తర్వాత కూడా మరో కార్యాలయానికి వెళ్లాలని సూచించడం, అక్కడికి వెళ్లిన తర్వాత తిరిగి వేరే చోటుకు పంపించడం వల్ల పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చిందని వాపోయాడు. చివరకు తన దరఖాస్తును ఎవరు పరిష్కరిస్తారో కూడా స్పష్టత లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నాడు.

కాలేజీ ప్రవేశానికి గ్యాప్ సర్టిఫికెట్ అత్యవసరంగా అవసరమైనప్పటికీ, ఇప్పటి వరకు అందకపోవడం వల్ల తన విద్యా భవిష్యత్తుపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశాడు. "నేను కొంత చదువుకున్నవాడినే అయినా ఇన్ని రోజులు తిరుగుతున్నా పని కాలేదు. సాధారణ ప్రజలు, నిరక్షరాస్యులు అయితే ఎంత ఇబ్బంది పడతారో అధికారులు ఆలోచించాలి" అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

గ్యాప్ సర్టిఫికెట్ జారీ ప్రక్రియపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, ప్రజలను ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి తిప్పకుండా చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థికి తక్షణమే గ్యాప్ సర్టిఫికెట్ జారీ చేసి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు

## పెబ్బేరులో విఎంసి మ్యూజికల్ స్టూడియో ప్రారంభం..

**- ప్రారంభించిన ప్రముఖ తెలంగాణ కళాకారుడు జగ్గిరెడ్డి**

పెబ్బేరు, జూలై 9 (జనంసాక్షి):వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన విఎంసి (VMC) మ్యూజికల్ స్టూడియోను గురువారం ప్రముఖ తెలంగాణ కళాకారుడు జగ్గిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టూడియో ప్రొప్రైటర్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ, వసుంధర మ్యూజికల్ ద్వారా సంగీతాభిమానులకు సుపరిచితుడిగా ఉన్న తాను, మన ప్రాంతంలో నాణ్యమైన రికార్డింగ్ స్టూడియో అవసరాన్ని గుర్తించి విఎంసి మ్యూజికల్ స్టూడియోను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు వనపర్తి జిల్లా, పరిసర ప్రాంతాలకు చెందిన గాయకులు, సంగీతాభిమానులు పాటల రికార్డింగ్ కోసం హైదరాబాద్, కరీంనగర్, నల్గొండ, సిరిసిల్ల, సిద్దిపేట వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని చెప్పారు.

ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అత్యాధునిక సౌకర్యాలతో పెబ్బేరు పట్టణంలోనే స్టూడియోను ఏర్పాటు చేశామని, సంగీతంపై ఆసక్తి ఉన్న యువతకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన రికార్డింగ్ సౌకర్యాన్ని అందించడమే తమ లక్ష్యమని ఎల్లారెడ్డి పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన కొత్త గాయకులను ప్రోత్సహిస్తూ వారి పాటలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ స్టూడియో వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రముఖులు, కళాకారులు, సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్టూడియో యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.



# నిరుద్యోగులకు ఉద్యోగం అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం...

- ఖేడ్ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభించిన మంత్రి...
- రెండు ఐటిఐలు రూ. 47 కోట్లు నిధులను ప్రారంభించిన మంత్రి...
- రాష్ట్ర కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి...
- జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్....
- ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి....





**నారాయణఖేడ్, జూలై 09 (జనంసాక్షి):** వృత్తి విద్యతోపాటు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ ఐఏఎస్ అధికారి కాంతి వాస్లే, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నగేష్ కుమార్ శెట్కర్, పిసిసి సభ్యులు కే శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, జూకల్ సర్పంచ్ రజిత వినయ్ కుమార్ పటేల్ నారాయణఖేడ్ లో మంత్రి వివేక్ వెంకటస్వామి కి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న నారాయణఖేడ్ లో వృత్తి విద్యతో పాటు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏటీసీ సెంటర్ ను టాటా టెక్నాలజీ ద్వారా సీ ఎస్ ఆర్ నిధులు రూ.31 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 16 కోట్లు నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో జాతీయ రహదారి పక్కన మూడు ఎకరాల విలువైన స్థలంలో ప్రభుత్వం నిధులతో భవనాలు సముదాయం, పెద్ద షెడ్డు తరహాలో వారి వర్క్ షాపు లో క్లాస్ రూం లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నిరుద్యోగ యువతకు అత్యధునిక సాంకేతిక పరిజ్ఞానంలో శిక్షణ ఇచ్చి, వారిని అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగాలకు అర్హులుగా తీర్చిదిద్దడమే ఈ టెక్నాలజీ సెంటర్ ఏటిసి ముఖ్య ఉద్దేశమని అన్నారు. నారాయణఖేడ్ ప్రాంతం యువతకు ఈ సెంటర్ ఎంతో గొప్ప వరమని, దీని ద్వారా ఎంతో మంది ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ మారుమూల ప్రాంతానికి అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇలాంటి ప్రతిష్ఠాత్మకమైన సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ వెనుకబడిన ఈ ప్రాంతం యువతకు సాంకేతిక నైపుణ్యాలకు అందించి, వారి భవిష్యత్తు బాటలు వేసేందుకు ఈ కేంద్రం ఎంతో దోహదప పడుతుందని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులు నైపుణ్యాల లేమితో వెనుక పడకుండా, పరిశ్రమలకు అవసరమైన అడ్వాన్స్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకుం టున్నందుకు అభినందనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నారాయణఖేడ్ పార్లమెంటు పరిధిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ అన్నారు. నియోజకవర్గం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేసినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఎస్సై అరవింద్‌ను కలిసిన పృథ్వీరజ్



**మునిపల్లి, జూలై 9 (జనంసాక్షి):** మునిపల్లి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అరవింద్ ను తెలంగాణ మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు. రైతులను ఎక్కడ ఇబ్బందులు గురి చేయకుండా చూడాలని కోరారు. కార్యక్రమం లో నాయకులు శేఖర్, పరమేష్, సుధాకర్, నర్సింలు, సంగమేశ్వర్, రాములు, మల్లేశం, మొగులయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు కెరీర్ మార్గదర్శక అవగాహన

- పేట విద్యాధికారి వెన్ను శేఖర్



**పెద్ద శంకరంపేట, జూలై 9 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట మండలం చీలపల్లి, శంకరంపేట జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో 9,10 తరగతి విద్యార్థులకు మార్గదర్శక కార్యక్రమం నిర్వహించారు, పదవ తరగతి తర్వాత ఉన్న కోర్సులు ఉచిత విద్య అవకాశా లపై కెరీర్ కౌన్సిలర్ చిదిర ఆనందం వివరించారు. స్పష్టమైన లక్ష్యంతో చదువుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెన్ను శేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సంపూర్ణ మద్దతు



**అమీన్పూర్, జూలై 9 (జనంసాక్షి):** నియోజకవర్గంలో పయాల నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడ ఇందిరమ్మ కాలనీలో శ్రీ దుర్గమ్మ దేవాలయం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, సీనియర్ నాయకులు మల్లేష్, జ్ఞానేశ్వర్, గోపాల్, శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డిని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి



**చిన్న శంకరంపేట్ జులై 9(జనంసాక్షి):** శంకరంపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొల్కూరి లక్ష్మారెడ్డిని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. లక్ష్మారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నరు. వైద్యుల సూచనల మేరకు చికిత్స కొనసాగిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆయన త్వరగా కోల్కొని మునుపటిలాగే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అలాగే ధైర్యంగా ఉండాలని సూచిస్తూ మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పట్లూరి రాజు, మాజీ సర్పంచ్‌లు మంచాల లక్ష్మణ్, సుల్ల దయానంద్ యాదవ్, పడాల శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి,మండల నాయకులు రామ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మహేందర్, ధర్మారెడ్డి, సంజీవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా లోపు పీఆర్సీ ప్రకటించాలి.. లేకుంటే ఉద్యమమే

- ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వానికి పీఆర్టీయూ హెచ్చరిక
- సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనా రెడ్డి





**సిద్ధిపేట, జూలై 9 (జనంసాక్షి):** ఉపాధ్యాయూ, ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న వేతన సవరణ కమిషన్ ను దసరా లోపు ప్రకటించాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి డిమాండ్ చేశారు. దసరా లోపు పీఆర్సీ ప్రకటించ కుంటే రాష్ట్ర వ్యాప్తంగా పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుడుతామని స్పష్టం చేశారు. పీఆర్టీయూ సిద్దిపేట రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఇర్కోడు, తోర్నాల, రావురూకుల, రాఘవాపూర్ పాఠశాలల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. సిద్ధిపేట రూరల్ మండల శాఖ అధ్యక్షుడు వెంకట నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కంతుల శ్రీశైలం ఆధ్వర్యంలో సభ్యత్వ కార్డులను ఉపాధ్యాయులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఆరోగ్య కార్డుల మార్గదర్శకాలను విడుదల చేసి ప్రతి ఉపాధ్యాయుడికి నగదు రహిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 హెడ్ కింద వేతనాలు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ లను మంజూరు చేయాలని కోరారు. సీపీఎస్ ఉపాధ్యాయులకు డీఏ బకాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన పదోన్నతులు, బదిలీలు తక్షణమే నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు.

గురుకుల పాఠశాలల్లో సమయాలను సవరించి ఉపాధ్యాయులపై అధిక పనిభారం తగ్గించాలని చెప్పారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని కోరారు. పాఠశాలల విలీనాలు, వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి గ్రామీణ పాఠశాలలు మూత పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కావెంజర్ల వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీసు నిబంధనలను అమలు చేసి ఉపాధ్యాయులకు ఎంఈఓ, జే ఎల్ పదోన్నతులు కల్పించాలని కోరారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వెంకట నర్సింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఆర్టీయూ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లేఖ

**- మెదక్ ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్ సమస్యలపైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**





**మెదక్ టౌన్ 09, (జనంసాక్షి):** ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్, మెస్‌లో నెలకొన్న ప్రమాదకర పరిస్థితుల, మెదక్ మెడికల్‌లో కాలేజ్ హాస్టల్లో తరచూగా, విషసర్పాలు, తేళ్లు ప్రవేశిస్తున్నాయని, ఇటీవల ఇద్దరు విద్యార్థులను తేళ్లు కుట్టిన ఘటనలు చోటు చేసుకున్నాయని. కావున వర్షాకాలంలో రస్సేల్స్ వైపర్, నాగుపాము, క్రిట్ వంటి విషసర్పాలు హాస్టల్ పరిసరాల్లో సంచరిస్తుండటంతో విద్యార్థుల భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడిందని తెలిపారు. చాలామంది విద్యార్థులు పరీక్షలకు కోసం సిద్ధమవుతున్న మొదటి సంవత్సరం చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థులు రాత్రివేళల భయాందోళనల, మానసిక, ఆరోగ్యం, చదువు పైన దీని ప్రభావం పడుతుందని విద్యార్థులు పేర్కొన్నారు. హాస్టల్, మెస్ భవనాల్లో పైకప్పులు కారడం, భవనాల దుస్థితి వంటి సమస్యలను, క్యాంపస్ లో సమగ్ర పెస్ట్ కంట్రోల్ మరియు సర్పాల, తేళ్లు నివారణ, హాస్టల్ మరియు మెస్ భవనాల పైకప్పుల మరమ్మతులు మరియు ఇతర నిర్మాణ లోపాలను అత్యవసరంగా సరి చేయాలి విద్యార్థులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు.

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా

## బండారు యాదగిరి రెండోసారి ఏకగ్రీవం



**సంగారెడ్డిప్రతినిధి, జూలై 9(జనంసాక్షి):** టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడిగా బండారు యాదగిరి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సంగారెడ్డిలోని టీఎన్‌జీవో భవన్‌లో నిర్వహించిన జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫైసల్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సలీం తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రుమాండ్ల అనిల్, ఉపాధ్యక్షులుగా మల్లేశం ,శ్రీనాథ్, మతీన్, ఆర్. సత్యనారాయణ రెడ్డి, కిషోర్, కోశాధికారిగా అన్వర్, జాయింట్ సెక్రటరీలుగా ఉల్లిగడ్డల శివకుమార్, శ్రీనివాసరెడ్డి, డి.సుమన్, వెంకటేష్, ఎం.ఏ. రవూఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా విలాస్ విల్సన్, అంజయ్య, ఉల్వల రాజు, రఫీ ఎన్నికయ్యారు. అలాగే జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడిగా ఆసిఫ్, ప్రధాన కార్యదర్శిగా బసవేశ్వర్, కోశాధికారిగా శ్రీధర్ జైన్, జాయింట్ సెక్రటరీగా భూపాల్ రెడ్డి ఎన్నికయ్యారు. చిన్న, మధ్యతరహా పత్రికల సంఘం అధ్యక్షుడిగా సిద్ధిక్ అహ్మద్, ప్రధాన కార్యదర్శిగా జవాన్ ఈశ్వర్, కోశాధికారిగా లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా నజీర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

## వర్షాభావ పరిస్థితుల్లో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- పేట మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ**



**పెద్ద శంకరంపేట, జూలై 9 (జనంసాక్షి):**
పెద్ద శంకరంపేట మండలంలోనీ తిరుమలాపూర్లో గురువారం నాడు వ్యవసాయ అధికారి నాగం కృష్ణ పంటలను పరిశీలించడం జరిగింది. దీనిలో పత్తి పెసర కంది పంటలను పరిశీలించడం జరిగింది .పత్తి పంటలో ఎప్పటికప్పుడు కలుపు తీయడం వలన పంట ఎదుగుదల అనేది తొందరగా రావడం జరుగుతుందినీ అదేవిధంగా ముందు నుండే వేప నూనె పిచికారి చేసుకున్నచో పురుగుల ఉధృతి అనేది చాలా వరకు తగుముఖపడు తుందని ఎటువంటి చీడపిడలు మరియు తెగులు వంటివి ఆశించకుండానే రైతులు ఎటువంటి రసాయనాలు పిచికారి చేయరాదు వేప నూనె ముందు పిచికారి చేసుకుంటే పురుగులు వృద్ధితి అనేది చాలా వరకు తగ్గించుకోవచ్చు తర్వాత పెట్టుబడి కూడా చాలా వరకు తగ్గించుకొని అధిక లాభాలు వస్తాయని, ప్రస్తుతం ఎల్ ని నో ఎల్ ప్రభావం వలన వర్షాలు తక్కువగా ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు వహించాలని 1% యూరియా పిచికారి చేసుకున్నచో కొంత వర్షాలు ఆలస్యమైన కూడా పంటలలో తేమశాతం తగ్గుముఖం పట్టకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది రైతులకు కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ ఏఈఓ వినీత్ రైతులు పాల్గొన్నారు.

# జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో వనపర్తి పోలీసుల విజయఢంకా

**- 11 పతకాలతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత**
**- విజేతలను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

**వనపర్తి బ్యూరో, జూలై 9 (జనంసాక్షి):** జోగులాంబ జోన్-7 పరిధిలో నిర్వహించిన జోనల్ పోలీస్ డ్యూటీ మీట్--2026లో వనపర్తి జిల్లా పోలీసులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మొత్తం 11 పతకాలు (5 బంగారు, 5 రజత, 1 కాంస్య) సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విజేతలను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,గురువారం ఘనంగా సన్మానించి అభినందించారు. జూలై 6 నుంచి 8 వరకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఈ డ్యూటీ మీట్‌లో మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్, నారాయణపేట జిల్లాలకు చెందిన పోలీసులు పాల్గొన్నారు. శాస్త్రీయ దర్యాప్తు, ఫింగర్ ప్రింట్స్, ఫోరెన్సిక్ సైన్స్, యాంటీ సబోటేజ్ చెక్, బాంబ్ డిస్పోజల్, కంప్యూటర్ అవేర్‌నెస్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ తదితర విభాగాల్లో జరిగిన పోటీల్లో వనపర్తి జిల్లా సిబ్బంది విశేష ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా ఎస్పీ సునిత రెడ్డి మాట్లాడుతూ పోలీస్ డ్యూటీ మీట్‌లు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు అత్యుత్తమ వేదికలని పేర్కొన్నారు. శాస్త్రీయ దర్యాప్తు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పేలుడు పదార్థాల గుర్తింపు, కంప్యూటర్ ఆధారిత పోలీసింగ్ వంటి అంశాల్లో ప్రాయోగిక అనుభవాన్ని ఈ పోటీలు అందిస్తాయని తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అధికారులు, సిబ్బంది మరింత కృషి చేసి జిల్లాకు మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.



**విజేతలు :**
1.క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ విభాగంలో ఎస్సై అంజద్ ప్రథమ స్థానం సాధించారు.
2.పోర్ట్రెయిట్ పార్లీ విభాగంలో పీసీ వి. రాజశేఖర్ ప్రథమ స్థానం దక్కించుకున్నారు.
3.కంప్యూటర్ అవేర్‌నెస్ విభాగంలో పీసీ సతీష్ ప్రథమ స్థానం సాధించారు.
4.బాంబ్ ఎక్స్‌ప్లోజివ్ విభాగంలో పోలీసు జాగిలం "మెస్సి"తో పాటు హ్యాండ్లర్ పీసీ ప్రవీణ్ ద్వితీయ స్థానం పొందారు.
5.బాంబ్ డిస్పోజల్ టీమ్ రూమ్ సెర్చ్-యాక్సిస్ కంట్రోల్ విభాగంలో పీసీలు జుబేర్, మునీంద్రమ్మ ప్రథమ స్థానం సాధించారు.
6.బాంబ్ డిస్పోజల్ వెహికల్ సెర్చ్ విభాగంలో పీసీలు గంగాధర్, జుబేర్ ద్వితీయ స్థానం దక్కించుకున్నారు.
సన్మాన కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, షీ టీం, భరోసా విభాగం సిబ్బంది, ఎస్సై అంజద్‌తో పాటు పతకాలు సాధించిన అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉర్కొండలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ఉర్కొండ, జూలై 09, (జనంసాక్షి);** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు హైదరాబాదు పయనీర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో జులై 10వ తేదీ అనగా నేడు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరగనుంది. శిబిరంలో రక్త పరీక్షలు, కంటి పరీక్షలు, క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నారు. అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు కూడా పంపిణీ చేయనున్నారు. అన్ని రకాల రోగాలకు సంబంధించి ప్రముఖ వైద్యులచే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించనున్నట్లు పయనీర్ ఆసుపత్రి క్యాంపు జనరల్ మేనేజర్ రవీందర్ రెడ్డి అన్నారు. స్థానిక సర్పంచ్ మంజుల శ్రీనివాసులు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించనున్నారు. గ్రామీణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## ఉప్పునుంతలలో ఘనంగా ఏబీవీపీ 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉప్పునుంతల, జూలై 9 (జనంసాక్షి):** ఉప్పునుంతల మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఉప్పునుంతల మండల శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కార్యకర్తలు స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కార్యకర్త మహేష్ మాట్లాడుతూ, 1949 జూలై 9న స్థాపించబడిన అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ నేటితో 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటోందన్నారు. కేవలం ఐదుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ నేడు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, అటక్ నుంచి కటక్ వరకు విస్తరించి, సుమారు 78 లక్షల మంది సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఏబీవీపీ ప్రత్యేక పాత్ర పోషించిందని, విద్యార్థి సమస్యల పరిష్కారంతో పాటు జాతీయ ప్రయోజనాల కోసం అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థి, జాతి ప్రయోజనాల కోసం ఏబీవీపీ ఉద్యమాలను కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, హాస్టల్ విద్యార్థులు, పూర్వ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ప్రభుత్వ ఐటీఐలో 13న ప్రధాని జాతీయ అప్రెంటిస్ మేళా

**- అర్హులైన అభ్యర్థులు సర్టిఫికెట్లతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ జయమ్మ పిలుపు**

**కల్వకుర్తి,(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలక్ష్యంతో కల్వకుర్తి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ)లో ఈ నెల 13వ తేదీ సోమవారం ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా (PMNAM) నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ కె.జయమ్మ తెలిపారు. ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్న ఈ అప్రెంటిస్ జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని అర్హులైన విద్యార్థులు,విద్యార్థినులు తమ విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు,జిరాక్స్ ప్రతులు,పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు మరియు ఇతర అవసరమైన ధ్రువపత్రాలతో జూలై 13న ప్రభుత్వ ఐటీఐ, కల్వకుర్తికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. మరిన్ని వివరాల కోసం 8500461186, 8500461220 నంబర్లను సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

## ఘనంగా ఏబీవీపీ 78వ ఆవిర్భావ దినోత్సవం



**ధన్వాడ జూలై 9 (జనంసాక్షి):** ధన్వాడ మండల కేంద్రం లో ఏబీవీపీ 78వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ధన్వాడ మండల శాఖ ఆధ్వర్యంలో 78వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ధన్వాడ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏబీవీపీ ధన్వాడ మండల కన్వీనర్ మాదారం రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో కలిసి జెండా ఆవిష్కరించారు. దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ అయిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సమస్యల పరిష్కారంతో పాటు జాతీయ చైతన్యాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు బోడ కురుమూర్తి, పూర్వ ఏబీవీపీ నాయకులు సుదర్శన్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, కురుమూర్తి యాదవ్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భగలాముఖి శక్తి పీఠం లో అమ్మవారి వాహనం ప్రతిష్ట



**శివ్వంపేట, జూలై 9 (జనంసాక్షి):** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో కొలువైన శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో గురువారం ఒక ప్రత్యేకమైన రోజు అని భగలాముఖి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగలాముఖి శక్తిపీఠం రోజురోజుకు పావర్ధమానం అవుతూ, ఈ క్షేత్రం దేశమంతటా ప్రసిద్ధమైనందున ఎందరో భక్తులు దేశ విదేశాల నుండి అమ్మవారి సేవ చేసుకోవడానికి ఇక్కడికి ఎందరో భక్తులు శక్తిపీఠానికి వస్తున్నందున మహా మంటపంలో ఇదువరకు ప్రతిష్ట చేసిన అమ్మవారి సింహ వాహనాన్ని భక్తులు కూర్చోవడానికి వీలుగా అమ్మవారి మహా మంటపంలో నుండి తీసి ధ్వజస్తంభ సమీపంలో ప్రతిష్ఠించడం జరిగిందన్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవం గురు దంపతులు శక్తిపీఠ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ శాస్త్రుల వేంకటేశ్వరశర్మ లక్ష్మీ దంపతుల చేతులమీదుగా వైదిక శాస్త్ర ప్రకారం ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో గంగవరం రామశర్మ ఇతర ప్రాంతాలకు చెందిన పూజారులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం




**వెల్దుర్తి, జులై 9 (జనంసాక్షి):** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని హనుమాన్ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయాన్నే గణపతి పూజ పుణ్యావాచనము రుత్విక్ హవనము నవగ్రహ పూజతో పాటు రుద్ర హోమ కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం ఆంజనేయునికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక సింధూర పూజ గావించారు అనంతరం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నవగ్రహాలకు తైలాభిషేకం అలాగే గ్రామంలోని భైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామంలో ఉన్న పురాతన నాగులకు పునఃప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు వేద పండితులు వెంకన్న శర్మ ఆధ్వర్యంలో ఈ క్రతు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గిరీశ్వర ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల అనేక శుభాలు జరుగుతాయని ఆయన తెలిపారు

## సనాతన ధర్మ రక్షణలో ముందు ఉండాలి



**అమీన్పూర్, జూలై 9 (జనంసాక్షి):** సనాతన ధర్మాన్ని రక్షించడంలో ప్రతి ఒక్కరు ముందుం డాలని భాజపా మండల పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు పేర్కొన్నారు. గురువారం బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడా ఇందిరమ్మ కాలనీలో శ్రీ దుర్గా మాత ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేసి మాట్లాడుతూ సనాతన ధర్మమే భారతీయ సంస్కృతికి జీవనాధారం అన్నారు. ప్రపంచ శాంతికి సనాతన ధర్మం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ సొసైటీ అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, నాయకులు రాజు, మల్లేష్, తిరుపతి మారుతి, కేశవులు పాల్గొన్నారు.

## బాలవికాస సంస్థ-సన్ రైజ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**బెజ్జంకి,జూలై 9,(జనంసాక్షి):** మండలం లోని కళ్లేపల్లి గ్రామంలో గురువారం సర్పంచ్ బిగుల్లా మోహన్ ఆధ్వర్యంలో బాలవికాస్ సంస్థ,సన్‌రైజ్ హాస్పిటల్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బిగుల్లా మోహన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శేషి వినీత్,వైద్యులు డాక్టర్ రమణి,డాక్టర్ వినయ్,వార్డు సభ్యులు మంకాలి మోహన్,ఒగ్గు కానుకయ్య,సన్‌రైజ్ హాస్పిటల్ క్యాంప్ మేనేజర్ కొత్తూరి రాజేందర్,బాలవికాస్ ప్రతినిధులు అన్నమేరి,సుజాత,సన్‌రైజ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంగళపర్తి మణికొండ

- యాదాద్రి ట్రస్ట్ బోర్డులో చోటు
- గ్రామ సేవలో తనదైన ముద్ర
- సామాజిక సేవలో యువతకు పిలుపు
- ప్రజాసేవలో మరో ముందడుగు
- నర్సాపూర్ స్నేహ బంధు (లయన్స్ క్లబ్) అధ్యక్షుడిగా కొనసాగింపు
- గ్రామ సమస్యలపై ముఖ్యమంత్రికి మెమరెండం అందజేత
- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి
- హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



**మనోహరాబాద్, జూలై10 (జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంగళపర్తి ప్రముఖ వ్యాపారవేత్త సేవా దార్శనికులు మణికొండ రాఘవేందర్ రావు యాదాద్రి ట్రస్ట్ బోర్డులో స్థానం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో గ్రామంలో సర్పంచ్ గా మరియు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు సామాజిక సేవలో యువత చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు గ్రామ సేవలో తనదైన ప్రత్యేక ముద్ర ప్రజా సేవతో పాటు ఆధ్యాత్మిక సేవలో మరో ముందడుగు నర్సాపూర్ స్నేహబంధు లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు గ్రామ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మెమ రెండం అందజేశారు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు అభివృద్ధి దిశగా బాటలు పడాలని సామాజిక సేవలో మరింత చురుకుగా పాల్గొనాలని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండాలని మంగళపర్తి గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

## మొన్న గొర్రెలు.. నేడు చేపలు.. రేపు మనుషుల ప్రాణాలా..?

- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీలు రద్దు చేయాలి
- దుర్వాసన వెదజల్లుతున్న విషవాయువుల మధ్య బతుకుతున్న మండల ప్రజలు
- సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



**బెజ్జంకి,జూలై 9,(జనంసాక్షి):** బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామం నుండి ప్రవహిస్తున్న సాగునీటి కాలువలో ఇథనాల్ ఫ్యాక్టరీల నుంచి విడుదలవుతున్నట్లు వ్యర్థాలు చేరి తోటపల్లి చెరువు కలుషితమై పెద్ద ఎత్తున చేపలు మృతి చెందిన ఘటనను సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ గుగ్గిళ్ల గ్రామ పరిసరాల్లో ఉన్న ఇథనాల్ ఫ్యాక్టరీల నుంచి విడుదలవుతున్న రసాయన వ్యర్థాలను సాగునీటి కాలువల్లోకి వదులుతున్నారని ఆరోపించారు.ఈ కలుషిత నీరు తోటపల్లి చెరువులోకి చేరడంతో పెద్దఎత్తున చేపలు మృతి చెందుతున్నాయని తెలిపారు.కాలుష్యం కారణంగా రైతులు పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని,పశువులు కూడా ఆ నీటిని తాగే పరిస్థితి లేదని అన్నారు ఇప్పటికే కలుషిత నీటిని తాగి గొర్రెలు మృతి చెందినట్లు స్థానిక గొర్రెల కాపరులు తెలిపారని పేర్కొన్నారు.చెక్‌డ్యాంలో చేపలు చనిపోవడంతో మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటోందని,దుర్వాసన వెదజల్లుతున్న కాలుష్యంతో పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీలను వెంటనే రద్దు చేసి,కాలుష్యాన్ని పూర్తిగా అరికట్టాలని సీపీఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది అనీ అన్నారు.సమస్య పరిష్కారంలో ప్రభుత్వం స్పందించకపోతే త్వరలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని,ఈ ఉద్యమానికి ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తిప్పారపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బొమ్మిడి సాయికృష్ణ,సంఘ ఎల్లయ్య,బోనగిరి లింగం,గ్రామస్తులు గాజె రాజు,గాగిళ్లపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ-ముస్లిం ఐక్యతకు ప్రతీకగా మంబాపూర్ ఆలీ అబ్బాస్ జాతర



**గుమ్మడిదల,జూలై 9(జనంసాక్షి):** గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామంలో జరుగుతున్న ఆలీ అబ్బాస్ జాతర హిందూ-ముస్లిం సోదర భావానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. జాతర ఉత్సవాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కులమతాలకు అతీతంగా వేలాది మంది భక్తులు ఆలీ అబ్బాస్ జాతరకు తరలివచ్చి మొక్కులు చెల్లించుకోవడం సంతోషకరమన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు సమాజంలో ఐక్యత, పరస్పర ప్రేమాభిమానాలు, సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురభి కుమార్ గౌడ్, శ్రీనివాస్, దయానంద్, అశోక్ చారి, ప్రకాష్, సత్యనారాయణ, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్యారవరం గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ నర్మదా రాణి రాజ్‌కుమార్ చర్యలు..

- డీఎంఎఫ్‌టీ గ్రాంట్‌తో బోరుబావి ఏర్పాటు



**ఝరాసంగం, జూలై 9 (జనంసాక్షి):** గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్యారవరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో డీఎంఎఫ్‌టీ గ్రాంట్ నిధులతో బోరు బావిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నర్మదా రాణి రాజ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ బసవరాజ్, మాజీ ఉపసర్పంచ్ మాణిక్ యాదవ్, వార్డు సభ్యులు శ్రీకృష్ణ, రాములు, చిరంజీవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు,ఆన్లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- సి.సి.టి.ఎన్.ఎస్. (2.0)లో కేసులను సకాలంలో నమోదు చేస్తూ, ప్రతి కేసు అప్డేట్ చేయాలి
- చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత వేగవంతం చేయాలి
- జోనల్ డ్యూటీ మీట్‌లో రాణించిన జిల్లా అధికారులకు అభినందించిన జిల్లా ఎస్పీ
- మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ. టి శ్రీనివాసరావు




**జోగులాంబ, జూలై 09(జనంసాక్షి):** గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులు, దర్యాప్తులో నాణ్యత, నేరాల నియంత్రణ అంశాలపై ఎస్పీ సమీక్షించారు. అలాగే ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని, రోడ్డు ప్రమాదాలు,ఆర్థిక నేరాలు,ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అన్ని పోలీస్ స్టేషన్లలో సి.సి.టి.ఎన్.ఎస్. (2.0)లో ప్రతి కేసును సకాలంలో నమోదు చేస్తూ,ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించి కేసులను వేగంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండేలా దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలి అని తెలిపారు. దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, దొంగిలించిన సొత్తును బాధితులకు అందించాలన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని, ఎస్.హెచ్.ఓ. లు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహనతో ముందస్తు సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. చట్ట ఉల్లంఘనల పై కఠిన చర్యలు తీసుకుంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్కను మరింత వేగవంతం చేయాలి వంటి అంశాలపై జిల్లా ఎస్పీ సూచనలు ఇవ్వడమైనది.

అదేవిధంగా సి.సి.టి.ఎన్.ఎస్. (2.0) వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి కేసును సకాలంలో నమోదు చేసి, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయడం ద్వారా దర్యాప్తు మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. సి.సి.టి.ఎన్.ఎస్.లో అందుబాటులో ఉన్న అన్ని టూల్స్, ఫీచర్లను పూర్తిస్థాయిలో వినియోగించడం ద్వారా పారదర్శకత, సమాచార సమన్వయం, సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు,ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ముఖ్యంగా సైబర్ నేరాల నివారణ కోసం గ్రామస్థాయి వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అక్రమ గంజాయి రవాణా, మట్కా,జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరుస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ నెల 6, 7 తేదీలలో జోగులాంబ జోన్, మహబూబ్ నగర్ నందు జోనల్ లెవల్ డ్యూటి మీట్ లో కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్,ప్రొపెషన్ ఫోటో మరియు వీడియోగ్రాఫీల్లో విభాగాల్లో పోటీపడి, స్టేట్ లెవెల్ డ్యూటి మీట్ కు ఎంపిక అయిన సిఐ గద్వాల టంగుటూరి శ్రీను, ఎస్సై గద్వాల రూరల్ శ్రీకాంత్, ఎస్సై మల్దకల్ శ్రీ హరి, ఎస్సై కోదండపూర్ తరుణ్ కుమార్ రెడ్డి, రాజోళి పి.సి. ప్రహల్లాద్, డాగ్ – జిమ్మీ , డాగ్ హ్యాండ్లర్ రాఘవేంద్ర, పి.ఆర్.ఓ. నవీన్ కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

ఈ సమావేశంలో డీఎస్పీ మొగిలయ్య, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టి. శ్రీను, వి. ప్రదీప్ కుమార్, శంకర్, డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ టాటా బాబు, సి.సి.ఎస్.ఇన్స్పెక్టర్ రవి,అలాగే అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది




అనంతరం జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పనిచేసే విలేకరులు అందరికీ ప్రభుత్వం తక్షణమే ఇల్లు కట్టుకునే వారికి రూ. 10 లక్షలు మంజూరు చేయాలని ఆయన మంత్రిని కోరారు. అయితే కొంతమంది విలేకరులు జిల్లాలో ఇప్పటికే ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నారని వారికి వెంటనే అట్టీ డబ్బులు చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతోపాటు జర్నలిస్టులకు అవసరమైన ప్లాట్లు, ఇల్లు ఇతర సంక్షేమ ఫలాలు మంజూరు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సభాముఖంగా మంత్రిని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ఇకపై మీసేవ కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్

**కేటీదొడ్డి,జూలై 09(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు సబ్సిడీ యూరియాను మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇకపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మీసేవ కేంద్రాల ద్వారా యూరియాను బుక్ చేసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. పారదర్శకతను పెంచడం మరియు సకాలంలో యూరియా పంపిణీ చేయడమే లక్ష్యంగా ఈ కొత్త విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలోని మీసేవ, వ్యవసాయ శాఖతో కలిసి ప్రారంభించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఈడీఎం శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్ నంబరుతో సమీపంలోని మీసేవ కేంద్రానికి వెళ్లాలి.మీసేవ ఆపరేటర్ రైతుల వివరాలు, సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేస్తారు. రైతు తనకు కావలసిన డీలర్ వద్ద యూరియా పరిమాణాన్ని ఎంచుకోవాలి. రైతు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీని ధృవీకరించిన వెంటనే, 'బుకింగ్ ఐడి' జారీ చేయబడుతుంది. మీసేవ ద్వారా పొందిన బుకింగ్ ఐడి 48 గంటలు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. బుకింగ్ గడువు ముగిసేలోపు డీలర్‌ను సంప్రదించి యూరియాను కొనుగోలు చేయాలి. కేవలం పది రూపాయల నామమాత్రపు రుసుముతోనే రైతులు ఈ సేవను పొందవచ్చు. రైతుల మొబైల్ నంబర్ తప్పనిసరిగా పాస్‌బుక్‌తో అనుసంధానమై యాక్టివ్‌గా ఉండాలి. మరిన్ని సందేహాల కోసం సమీప వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించవచ్చు.రాష్ట్రంలోని రైతులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకుని, సబ్సిడీ యూరియాను అధికారిక బుకింగ్ విధానం ద్వారా పొందాలని వ్యవసాయ శాఖ సూచించింది.

## పాల్వాయిలో క్షయ వ్యాధిపై అవగాహన



**మల్దకల్, జూలై 9(జనంసాక్షి):** మండల పరిధిలోనిపాల్వాయి గ్రామంలో క్షయ వ్యాధిపై గ్రామ సర్పంచ్ సుజాత అధ్యక్షతన వైద్య డాక్టర్ స్వరూపరాణి ఆదేశానుసారం టీబీ వ్యాధి నిర్ధారణ అవగాహన నిర్వహించారు.ఈ వ్యాధి ఎక్కువగా ధూమపానం,మద్యం సేవించే వారికి,రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్న వారికి వ్యాధిసోకిన వారు ఎక్కువగ బయటతిరగరాదు, ఉమ్మరాదు, వైద్యులు సూచించిన విధంగా 6నెలలు క్రమం తప్పకుండ మందులు వాడితే వ్యాధి కచ్చితంగ నయం అవుతుంది,టీబీ వ్యాధి చాప కింద నీరుల సాగుతోంది వ్యాధి సోకేదాక వ్యక్తికి తెలియదు.వ్యాధిపై ప్రతి ఒకరికి అవగాహన కలిగి ఉండాలి,క్షయ వ్యాధి జుట్టు, గోళ్లు మినహా శరీరంలోని అన్ని అవయవాలకు వ్యాపించే అవకాశాలు ఉన్నాయని,ఎక్కువఊపిరి తిత్తులు,పేగులు,ఎముకలుమూత్రపిండాలు మెదడు,వెన్నెముక వ్యాదిసోకిన వారికి వైద్య ఆరోగ్యశాఖ బలవర్ధక పోషకాహారాన్ని తినేందుకు వ్యాధి పూర్తిగ నయం అయేవరకు ప్రతినెల 1000 రూపాయలు ఇస్తారు.టీబీ వ్యాదిని గుర్తించడం ఇలా 2వారాలకు పైగ దగ్గు, రెండు వారలకు మించి జ్వరం,దగ్గి నప్పుడు తెమడలో రక్తం పడటం, స్వల్ప కాలంలో బరువు తగ్గటం, ఆకలిలేక పోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,మెడ భాగంలో వాపు,తొందరగా అలసిపోవడము,ఈరోజు 98 అనుమానితులను ఎక్రే పరీక్షలు నిర్వహించడం జరిగింది రిపోర్టులోపాజిటివ్ వచ్చిన వెంటనే వారికి మందులతో చికిత్స ప్రారంభించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్,డాక్టర్,ప్రణీత, పిహెచ్ఎంసత్యమ్మ,ఏఎన్ఎం మేరీ,హెల్త్ అసిస్టెంట్ జయరాములు,టెక్నీషియన్ ఉదయ్,వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో పీహెచ్‌సీ

- సిబ్బంది కొరత... రోగులకు తప్పని అవస్థలు

**గుండుమాల్ జూలై 9( జనంసాక్షి):**

మండలంలోని అతి పెద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యలతో సతమతమవుతుంది. నిత్యం రోగులతో రద్దీగా ఉండే గుండుమాల్ పీహెచ్‌సీలో సిబ్బంది కొరత, నీళ్లు, కరెంటు కొరత వేధిస్తుంది. అంతేగాక పీహెచ్‌సిలో ఉన్న సిబ్బందికి మీటింగ్ హాల్ లేక చెట్ల కింద సమావేశం నిర్వహిస్తున్నారు.

వానకాలం, ఎండాకాలం చాలా ఇబ్బందిగా ఉందని వైద్య సిబ్బంది చెబుతున్నారు. రోజుకు ఈ పీహెచ్‌సీకి సుమారు 50 మంది రోగులు వస్తుంటారు. సరైన సదుపాయాలు లేకపోవడంతో రోగులు ఈ పీహెచ్‌సి కి రాకుండా ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తున్నారు. అధికారులు చొరవ తీసుకుని హెల్త్ సూపర్ వైజర్, ల్యాబ్ టెక్నీషియన్, సీనియర్ అసిస్టెంట్, ఫార్మసిస్ట్, అసిస్టెంట్ పారామెడికల్ ఆఫీసర్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ ను నియమించాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు. మండలంలోని ప్రజలకు ఏదైనా ఆపద వస్తే ప్రైవేట్ వాహనంలో రావాల్సిన పరిస్థితి.

జిల్లా కలెక్టర్, డీఎంహెచ్‌వో, అధికారులు గుండుమాల్ మండల ప్రజలను దృష్టిలో ఉంచుకుని అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అదేవిధంగా ప్రత్యేకమైన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేసి 24 గంటలు కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బంది కోరుతున్నారు.

## జీడిపల్లి చెరుగుట్టపై విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలం..

- ప్రత్యేక గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం



**కల్వకుర్తి,జూలై 9,(జనంసాక్షి):** కల్వకుర్తి మండలంజీడిపల్లి గ్రామంలో ప్రతిపాదిత విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు చెరుగుట్ట ప్రాంతంలో స్థలాన్ని కేటా యిస్తూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.జీడిపల్లిగ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. సర్పంచ్ కంచ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి జీడిపల్లిచెరుగుట్ట ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా స్థలాన్ని కేటాయించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.సబ్‌స్టేషన్ ఏర్పాటు వల్ల గ్రామంలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు వ్యవసాయానికి,గృహవినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం. శ్రీను, గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు పుష్పలత,భీమయ్య,ఖాజ,భూలక్ష్మి, రామకృష్ణ, రాములమ్మ, నాగయ్య, గ్రామస్తులుభాస్కర్, శ్రీను గ్రామపంచాయతీ సిబ్బంది అర్జున్,నాగయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి దోహదపడే ఈ నిర్ణయాన్ని గ్రామ ప్రజలు స్వాగతించారు.